


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 26, జూన్ 2025 | 16 పేజీలు


## హత్య కేసులో ఏడుగురు నిందితులకు జీవిత ఖైదు..

కీలక తీర్పును వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసులో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి బుధవారం కీలక తీర్పును వెలువరించారు. ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

3వ పేజీలో

## మరింత మెరుగ్గా ఇన్‌పేషంట్ సేవలు అందించాలి..



2వ పేజీలో...

నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు చర్యలు

నవంబర్ నాటికి 355 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రిలో తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త : మరింత మెరుగ్గా ఇన్‌పేషంట్ సేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం రామగుండం జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న డ్రగ్ స్టోర్, సెంట్రల్ ల్యాబ్, చిన్నపిల్లల విభాగం, ఆర్ట్ సెంటర్, చర్మ చికిత్స ఓటి, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.

## గోశాలలో నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి



2వ పేజీలో...

తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ

రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మూడు గ్రామాల్లోని 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పెంచాలని ఆదేశం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# డ్రంకెన్ డ్రైవ్‌పై ఉక్కు పాదం

తాగి నడిపితే జరిమానా, జైలు శిక్ష అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ

ఉమ్మడి జిల్లాలో పోలీస్ స్టేషన్లకు అత్యాధునిక బ్రీత్ ఎనలైజర్లు పంపిణీ

మద్యం మత్తులో యువత వాహనాలు నడపవద్దని సూచన



తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు

2 లో..

రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండలాల్లో వాహనాల తనిఖీలు నిత్యం చేస్తున్నారు. ఒకవైపు పోలీస్ విధులను నిర్వహిస్తూనే మరోవైపు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ డ్రగ్స్ నిర్మూలనకు అన్ని రకాల చర్యలను పోలీస్ శాఖ తీసుకుంటుంది. ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఉంటుందో అక్కడ పోలీస్ శాఖ తమవంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రశాంత వాతావరణం ఏర్పడేందుకు కృషి చేస్తుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా తమ వంతు పాత్ర నిర్వహిస్తుంది. లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపే వారిని పట్టుకుని ఫైన్ విధిస్తున్న సంగతి తెలిసిందే. మైనర్లు వాహనాలు నడపకుండా కూడా అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రత్యేక తనిఖీల డ్రైవ్స్ నిర్వహిస్తున్నారు.

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

## రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మూడు గ్రామాల్లోని 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పెంచాలని ఆదేశం

గోశాలలో నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ



వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు.గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోని హనుమక్కపల్లిలో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూడపల్లిలోని 20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్ ,ఐడి కార్డ్ అందించాలని సూచించారు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై శిక్షణ అందజేయాలని, అలాగే సైలేజ్ బేలింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాభాయ్, పశుసంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై పొందిన అధికారికి సన్మానం

గోదావరిఖని,ప్రభాతవార్త:

సింగరేణి ఓసిపి 1 గని మేనేజర్గా పదోన్నతి పొందిన ఓసిపి 3 గని సేఫ్టీ ఆఫీసర్ రావుల పాపయ్యను మైనింగ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.బుధవారం ఓసిపి 3 గని ఆవరణలో శాలువా కప్పి,పూలబొకే అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా రావుల పాపయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ పురోగతికి కార్మికులు,అధికారులు ఐక్యతతో పనిచేయాలని అన్నారు.సింగరేణి లక్ష్య సాధనలో మైనింగ్ సిబ్బంది పాత్ర మరువలేనిదని కొనియాడారు.పనిలో అంకితభావం,సమష్టి కృషితో పని చేయడం ద్వారా అధికోత్పత్తి సాధించవచ్చునని సూచించారు.తన పదవీ కాలంలో సహకరించిన మైనింగ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ సిబ్బంది నాయకులు మాదాసి రామమూర్తి,డి.శ్రీనివాస్,చల్లా రవీందర్ రెడ్డి, అజయ్,రాజన్న,రమేష్ బాబు, రాజేష్,లవకుమార్, విజయకుమార్, వెంకటేష్,గౌస్,రామకృష్ణప్ప,గురుచరణ్,జనగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి కృషి ఫలితంగానే అంబులెన్స్ఏర్పాటు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఏఐటియుసి కృషి వల్లనే జిడికె 11వ గనిలో సంజీవని అంబులెన్స్ ను సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేష్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిలో పని చేస్తున్న కార్మికులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే, అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందించేందుకు బాధితులను ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్ళాలంటే గోదావరిఖని ఆసుపత్రి చాలా దూరంగా ఉన్నందున, వారి సౌకర్యార్థం గనిపై సంజీవని అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 యాజమాన్యంకు గత కొన్ని నెలల క్రితం ప్రతి నెలా జరిగే ఏరియా లెవెల్ స్ట్రక్చర్ సమావేశంలో డిమాండ్ పెట్టి చర్చించడం జరిగిందని తెలిపారు. ఆర్జీ 1 యాజమాన్యం అంబులెన్స్ ఏర్పాటుకు అంగీకరించినప్పటికి సంజీవని అంబులెన్స్ కు డ్రైవర్ల కొరత కారణంగా ఏర్పాటులో ఆలస్యం జరిగింది తప్ప ఇది మా వల్లే సంజీవని అంబులెన్స్ ఏర్పాటు చేశారని, ఇతర యూనియన్లు ప్రచారం చేయడాన్ని ఏఐటియుసి తరుపున ఖండించారు. అదేవిధంగా సంజీవని అంబులెన్స్ను ఏర్పాటు చేసిన ఆర్జీ 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్కు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## మరింత మెరుగ్గా ఇన్‌పేషంట్ సేవలు అందించాలి

-నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు చర్యలు

-నవంబర్ నాటికి 355 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-రామగుండం జనరల్ ఆసుపత్రిలో తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త:





మరింత మెరుగ్గా ఇన్‌పేషంట్ సేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం రామగుండం జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న డ్రగ్ స్టోర్, సెంట్రల్ ల్యాబ్, చిన్నపిల్లల విభాగం, ఆర్ట్ సెంటర్, చర్మ చికిత్స ఓటి, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనరల్ ఆసుపత్రిలోని పిడియాట్రిక్ విభాగంలో నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా చిన్నపిల్లల విభాగంలో నవజాత శిశు సంరక్షణ ప్రత్యేక యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లల కోసం అవసరమైన వార్మర్లను వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. జనరల్ ఆసుపత్రిలో డ్రగ్ స్టోర్, ల్యాబ్ వైద్య పరీక్ష రికార్డులను పూర్తి స్థాయిలో డిజిట్యలైజ్ చేయాలని అన్నారు. ల్యాబ్ నుంచి వైద్య పరీక్షల ఫలితాలు గంట సమయంలో వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్ స్టోర్ లో గడువు ముగిసిన మందులు పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ సేవలు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. అనంతరం 142 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం మూడవ అంతస్తు స్లాబ్ పని పూర్తి అయిందని, నవంబర్ నాటికి పూర్తి స్థాయిలో ఆసుపత్రి నిర్మించి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, గోదావరిఖని ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ సర్ఫేస్ పోస్టులకు కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ సర్ఫేస్ పోస్టుల కోసం బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ కమిటీ అధికారులు ఎస్ఓటుజిఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి ల పర్యవేక్షణలో ఈ కౌన్సెలింగ్ జరిగింది. మొత్తం ఫిట్టర్ సర్ఫేస్ పోస్టుల కోసం 47 మంది దరఖాస్తు చేసుకోగా,సీనియారిటీ ప్రాతిపదికన 8 పోస్టులను ఇవ్వటం జరిగిందని,ఎలక్ట్రిషియన్ పోస్టుల కోసం 44 మంది దరఖాస్తు చేసుకోగా 7 పోస్టులను సీనియారిటి ప్రాతిపదకన భర్తీ చేయటం జరిగిందని తెలిపారు. కౌన్సిలింగ్‌ను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ ఎండి.ఫిరోజ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, వివిధ గనుల ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌పై ఉక్కు పాదం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అద్భుతమని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మరం చేశారు. తాగి వాహనాలను నడిపే వారిని పట్టుకుని జరిమానా విధించడంతోపాటు జైలు శిక్ష అనుభవించేలా చర్యలు తీసుకుంటున్నారు. తాగి వాహనాలు నడిపితే జరిగే నష్టాలు అంతా ఇంతా కాదు. తాగి వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నందున పోలీస్ శాఖ మరింత అప్రమత్తమై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు గ్రామస్థాయిలో సైతం నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ డ్రంకెన్ డ్రైవ్ తో జరిగే నష్టాలను వివరిస్తూ అందరిని చైతన్య పరుస్తున్నారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. మండలాల పరిధిలోని గ్రామాలలో తనిఖీలు నిర్వహిస్తూ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేస్తున్నారు. పట్టుబడిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు ఇటీవల కాలంలో అత్యధిక బ్రీత్ ఎనలైజర్లు పంపిణీ చేశారు. ఈ ఎనలైజర్లు తో తనిఖీలు మరింత ముమ్మరమయ్యాయి. విస్తృత తనిఖీల నేపథ్యంలో కేసుల నమోదు సంఖ్య తగ్గుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పటిష్ఠంగా తనిఖీలు నిర్వహిస్తూ మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రమాదాల బారిన పడకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా యువత ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారు. దీంతో పోలీస్ శాఖ అధికారులు యువతకు పలు సూచనలు సలహాలు ఇస్తూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అంటున్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. అయినప్పటికీ యువత మారకపోవడంతో మరింత కట్టుదిట్టమైన చర్యలను పోలీస్ శాఖ తీసుకుంటుంది. బ్రీత్ ఎనలైజర్లతో టెస్టులు నిర్వహించి పాయింట్ల ఆధారంగా జరిమానాలు విధిస్తున్నారు. 200 పాయింట్లు దాటితే జైలు శిక్ష తప్పదు. 50 నుంచి 100 పాయింట్లు వరకు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. వంద నుంచి 200 పాయింట్లు వస్తే 2000 రూపాయలు జరిమానా విధిస్తారు. 200 దాటితే జైలు శిక్ష సైతం పడుతుంది. అందుకే మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీస్ శాఖ సూచిస్తుంది. నిఘా మరింత పెంచారు. డ్రంకెన్ డ్రైవ్ పై ఫోకస్ పెట్టారు. తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఇతరులు కూడా ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెమినార్లు, సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. తాగి వాహనాలు నడిపితే జరిగే నష్టాలు ప్రజలకు వివరించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా డ్రగ్స్ కు బానిసలు అయితే వచ్చే అనర్థాలను తెలియజేస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నందున మద్యానికి, డ్రగ్స్ కు బానిసలు కావద్దని పేర్కొంటున్నారు. మండల పోలీస్ స్టేషన్లో పరిధితోపాటు పట్టణ కేంద్రాల్లో పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తనిఖీలు ముమ్మరం చేస్తుండడంతో కేసుల నమోదు తగ్గుముఖం పట్టాయి.

## రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

కలెక్టర్ కోయ శ్రీహర్ష

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేధించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్ల పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు.రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, దీనిపై సంబంధిత మండలాల తహసీల్దార్,ఎంపీడీవో, ఎం ఏ ఓ, ఎస్ .హెచ్ .ఓ. అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, ప్రకటనలో తెలిపారు.

# హత్య కేసులో ఏడుగురు నిందితులకు జీవిత ఖైదు..

**-కీలక తీర్పునువెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి**
**-నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు:జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో్ ప్రభాత వార్త:

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసులో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి బుధవారం కీలక తీర్పును వెలువరించారు. ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.కేసు వివరాల్లోకి వెళ్తే దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులైన ఏ1 నుండి ఏ7 వరకు మరియు మృతుడు పడాల రాజారెడ్డి, గాయపడిన పడాల చిన్న రాజారెడ్డి అందరూ ఒకే గ్రామానికి చెందిన మున్నూరుకాపు కులస్థులు. 2021, జూన్ 15వ తేదీ రాత్రి సుమారు 9:40 గంటలకు ఒక వివాహ కార్యక్రమం సందర్భంగా జరిగిన వాగ్వాదం ఈ దారుణ ఘటనకు దారితీసింది. ఏ1 సుంకే రమేష్ తన పరువుకు భంగం కలిగిందని భావించి, పడాల రాజారెడ్డిని చంపాలని నిర్ణయించుకున్నాడు. అతని కుటుంబ సభ్యులైన ఏ2 నుండి ఏ7 వరకు ఉన్న నిందితులు కూడా ఈ దాడిలో పాలుపంచుకున్నారు. ఏ1 సుంకే రమేష్ మరియు ఏ2 సుంకే రాజు పార, కర్రలతో పడాల రాజారెడ్డిపై దాడికి పాల్పడగా, మిగిలిన నిందితులు ఏ3 నుండి ఏ7 వరకు వారిని రెచ్చగొట్టి, దాడికి సహకరించారు. ఈ ఘటనలో తొలుత నిందితులు చంపాలనే ఉద్దేశ్యంతో పడాల రాజారెడ్డిపై దాడి చేశారు. అక్కడే ఉన్న పడాల రాజారెడ్డి తమ్ముడు పడాల చిన్న రాజారెడ్డి ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, అతనిపై కూడా విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వారిని వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యలో ఆర్మూర్ వద్ద అదే రోజు రాత్రి 11:55 గంటలకు పడాల రాజారెడ్డి మరణించారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచగా బుధవారం జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి ఏడుగురు నిందితులకు జీవిత ఖైదీతో పాటు జరిమానాలు విధించడం జరిగింది.

నిందితుల వివరాలు:( ఏ1 సుంకే రమేష్, ఏ2 సుంకే రాజు, ఏ3 సుంకే రంజిత్, ఏ4 సుంకే సురేష్ ,ఏ5 సుంకే లక్ష్మి, ఏ6 సుంకే రాజేశ్వరి, ఏ7 సుంకే దశరథ్) వీరందరూ ఇబ్రహీంపట్నం గ్రామం, మండలం వాసులు. ఏ1 నుండి ఏ6 వరకు ఉన్న నిందితులకు ఒక్కొక్కరికి రూ. 3500/ చొప్పున జరిమానా, ఏ7కు రూ. 4000/ జరిమానా విధించబడింది.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారుఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. మల్లికార్జున్ ,దర్యాప్తు అధికారులు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వెంకట్రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. శ్రీను, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ టి. రంజిత్,సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

## నేరాలు-దారుణాలు

# మల్యాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అరెస్టు

**-50,600 దుర్వినియోగం**

చందుర్తి జూన్ 25 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో తపాలా కార్యాలయంలో బ్రాంచ్ పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి. షరీఫ్ ఖాతాదారులకు చెందిన డబ్బులు 50, 600 రూపాయలలో సొంతానికి వాడుకోనడంతో జగిత్యాల పోస్ట్ ఆఫీస్ ఇన్స్పెక్టర్ ఎండి. సఫియోద్దీన్ చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి షరీఫ్ పై కేసు నమోదు చేసి బుధవారం అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై జిల్లెల రమేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

పెగడపల్లి, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన యువకుడు భోగ సత్యనారాయణ (30) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన నలుగురు స్నేహితులు కలిసి బిర్యాని కోసం రెండు ద్విచక్ర వాహనాలపై రాముడుగు మండలం గోపాల్రా వుపేట్ వెళ్లి తిరిగి వస్తుండగా మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో నరసింహునిపేట గ్రామ శివారులో స్కూటీ నడుపుతున్న తాటిపాముల మధుకర్ స్పీడ్ బ్రేకర్ రావడంతో అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక ద్విచక్ర వాహనం నడుపుతున్న తాటిపాముల భాస్కర్ వారిని ఢీకొనగా నలుగురు అక్కడే క్రింద పడగా భోగ సత్యనారాయణ కు తలకు తీవ్ర గాయాలు కాగా, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.గాయాలైన వారిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ భోగ సత్యనారాయణ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. తాటిపాముల మధుకర్, తాటిపాముల భాస్కర్, కొత్తూరు నవీన్ లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై ఈ. కిరణ్ కుమార్ తెలిపారు. మృతుని తల్లి వజ్రవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం...

**-రోడ్డు ప్రమాదం మరో ప్రాణాన్ని బలి తీసుకుంది**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి దుర్మరణం చెందాడు.శేఖర్ స్థానికంగా ఓ పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఈరోజు ఉదయం రోడ్డు క్రాస్ చేస్తున్న టాటా ఏసీ వాహనాన్ని అతి వేగంగా వచ్చి శేఖర్ ఢీకొట్టాడు. అతివేగంగా ఢీకొట్టడంతో శేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న వరుస ప్రమాదాలతో వాహనదారులంతా నెమ్మదిగా మరియు జాగ్రత్తగా నడపాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని పోలీసులు సూచిస్తున్నారు.

# వ్యవసాయ బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**-మల్యాలలో విషాదం**

చందుర్తి జూన్ 25 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కొలుకుల లక్ష్మి ( 50) సంవత్సరాల మహిళా మంగళవారం వేకువజామున వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మహిళ శవాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. లక్ష్మి గత కొద్దిరోజుల నుండి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుందని, క్యాన్సర్ ఆస్పత్రికి తీసుకు వెళ్లగా వైద్యులు లక్ష్మికి కీమోతెరపీ చేయాలని సూచించడంతో మన స్థాపం చెంది ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు, గతంలో మృతురాలు లక్ష్మి మల్యాల గ్రామ సేవకురాలుగా పనిచేసింది, మృతురాలికి ఇద్దరు కూతుళ్లు దేవేంద్ర, కవిత కుమారుడు తిరుమల్ ఉన్నారు. కుమారుడు జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్ళాడు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైద్యం వికటించిన సంఘటనలో ఆర్ఎంపీ డాక్టర్‌పై కేసు నమోదు

చందుర్తి-ప్రభాతవార్త:

వృత్తి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఓ చిన్నారి అపస్మారక స్థితికి వెళ్లడానికి కారణమైన ఆర్ఎంపి వైద్యుడి పై బుధవారం కేసు నమోదు చేసి విచారణ చేపటిన్నట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కదురిక సరితరమేష్ ల కూతురు మహాల కు గత గురువారం తేలు కుట్టిందని జోగాపూర్ కు చెందిన ఆర్ఎంపి వైద్యుడు సంజీవ్ ను సంప్రదించారు.రెండు ఇంజక్షన్లు ఇచ్చి నయమవుతుందని ఆర్ఎంపి వైద్యుడు ఇంటికి వెళ్లిపోయాడు.మరుసటి రోజు ఉదయం మహాల కళ్ళు తేలేసి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా ఆర్ఎంపి వైద్యుడు సంజీవ్ కు కుటుంబ సభ్యులు సమాచారం అందించారు.ఆర్.ఎం.పి వైద్యుడి సూచన మేరకు వేములవాడ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ వెంటిలేషన్ పై అపస్మారక స్థితిలో ఉన్నట్లు తల్లి సరిత తెలిపారు.సరిత ఫిర్యాదు మేరకు ఆర్.ఎం.పి వైద్యుడు పై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు

# కోటగిరి వెంకటస్వామికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, సమాచార హక్కు విభాగం కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇబ్రహీంపట్నం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి నియమితులైన శుభ సందర్భంగా ఆయన స్వగ్రామమైన ఇబ్రహీమపట్నం మండలంలోని గోధూర గ్రామంలో గ్రామ ప్రముఖులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ కోటగిరి వెంకటస్వామి మొదటి నుంచి అభ్యుదయ భావాలు కలిగి, ఎల్లప్పుడూ గ్రామ సంక్షేమం కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నిస్వార్థ నాయకుడిగా, సేవకుడిగా, విద్యావేత్తగా గుర్తింపు పొందాలని అన్నారు. పార్టీని నమ్ముకుని పార్టీకోసం అహర్నిశలు ఆయన చేసిన కృషిని గుర్తించి పార్టీలో మంచి పదవిని పొందడం మాకు మా గ్రామ ప్రజలకు గర్వకారణమని గ్రామ ప్రముఖులు ప్రజలు హర్షం వ్యక్తం



చేశారు. మున్ముందు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ లు గోధూరు మురళి, చెట్ల చంద్రశేఖర్ గౌడ్, సోమ ప్రభాకర్, తాటికొండ రవితేజ, భూరం సంజీవ్, భూరం నారాయణ, శంకర్, మ్యాన సత్యం, రాజారెడ్డి, చీమల శ్రీనివాస్, కోటగిరి క్రాంతి కుమార్, కోటగిరి చైతన్య, కోటగిరి సిద్దార్థ, చీమల రాజు, శ్రీకర్, రాజేష్, ప్రవీణ్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు లైసెన్స్ కలిగి ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న షాపులను బుధవారం పరిశీలించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న షాప్ యజమానులు,ట్రేడ్ లైసెన్స్ తప్పని సరిగా తీసుకొని వ్యాపారం చేసుకోవాలని సూచించారు.అలాగే ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,కొందరు వ్యాపారులు ఇండ్లలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా షాపులు నడపడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిని గుర్తించి నోటీస్ ఇవ్వడం జరిగిందని అటువంటి ఇళ్లను కమర్షియల్ గా మార్చడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్ ,నరేష్ ,అశోక్, పున్నం నాయక్, నర్సయ్య, మహిపాల్ ,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో కోరుట్ల, మెట్పల్లి విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనీ హరిద్వార్ లో 24 , 25 తేదీల్లో జరిగిన 42 వ జూనియర్, 39 వ సబ్ జూనియర్ క్యూర్గి జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ లో కోరుట్ల పట్టణానికి చెందిన కొంద్ర ధన్విన్ , మెట్పల్లి పట్టణానికి చెందిన ఆకోజి దేవాంశ్, బిజ్జారాపు సాన్విత్ లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సబ్ జూనియర్ విభాగంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ను జాతీయస్థాయిలో సాధించడం జరిగిందని నేషనల్ కోచ్ మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు మాస్టర్ నావనంది రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్లేయర్స్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కురువ శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముత్తా శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి. సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ పి రాజేందర్ , సతీష్ , రాహుల్, దీక్షిత అమిత్య , జశ్వంత్ లు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జాతీయ పసుపు బోర్డు రాష్ట్రానికి తీసుకువచ్చిన సందర్భంగా కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన నిమిత్తం పసుపు రైతులు, ఇందూరు పార్లమెంట్ బిజెపి కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, ఓబిసి రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు తిరుమల వాసు, సుధ వేణి మహేష్, కస్తూరి లక్ష్మీ ్మనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం, జక్కుల జగదీశ్వర్, రాచమడుగు శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, చిరుమల్ల ధనుంజయ్, గిన్నెల శ్రీకాంత్, ఉరుమళ్ళ చరణ్, శ్రీనివాస్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, ముల్క ఆంజనేయులు, రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి సాడిగే మహేష్ , కలాల సాయిచంద్, చెట్పల్లి ఓం ప్రకాష్, జక్కుల ప్రవీణ్ ,తాహీర్, గుండేటి సాయి, రాగం శెట్టి సాయి, బూత్ అధ్యక్షులు బిజెపి, బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి బాధితునికి అందజేత

**గ్ణంగాధర,ప్రభాత వార్త.** గంగాధర మండలం మంగపేట గ్రామానికి చెందినా అనిల్ కుమార్ అనే వ్యక్తి మొబైల్ పోగొట్టుకోగా మొబైల్ యొక్క ఐ యం ఇ ఐ నంబర్ ను సి ఇ ఐ ర్ పోర్టల్ లో నమోదు చేసి మొబైల్ ఫోన్ ను తిరిగి రికవరీ చేసి బాధితునికి అప్ప గించడం జరిగింది. ఈ సందర్భంగా గంగాధర ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్ పోగొట్టుకున్నట్లయితే వారు దిని౹ళి పోర్టల్ లో మొబైల్ యొక్క పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ను రికవరీ చేయడం జరుగుతుందని ప్రజలు దిని౹ళి పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ప్రజల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ నాయకులు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ 11వ మహాసభ సి ప్రభాకర్ భవన్ లో బుధవారం ఘనంగా జరిగింది. ముందుగా సిపిఐ కార్యాలయం ముందు పార్టీ పతాకాన్ని ఎగరవేసి, అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని కంగారు ఆపరేషన్ పేరుతో




మావోయిస్టులను హతమారుస్తున్నారన్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధంలో అమెరికా పాత్ర పై భారత్ మాట్లాడాలని, రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి నూతన పింఛన్లు వెంటనే ఇవ్వాలని తీర్మానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా స్వచ్ఛందంగా సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్ల ఎన్నికలలో పోటీ చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు మహమ్మద్ మోలానా, ఎండి.ముక్రం సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చిన్న విశ్వనాథం, పట్టణ కార్యదర్శి ఏ. రాధ, తిప్పర్తి రమేష్, మ్యాదరి గణేష్, మహమ్మద్ అలీ, చింతకింది గణేష్, అశోక్ దాసరి మనోహర్, జాగిలం భూమయ్య, అందే వంశీకృష్ణ, ఎండి సమీర్, సాంబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త :

వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని, రికార్డ్స్ ను, పరిసరాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,



పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సిఐ సురేష్ బాబుకు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షి స్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలన్నారు. సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్ర్రామలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించా లని సూచించారు. అనంతరం కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు , డిఆర్సిబి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్, శ్యామ్ రాజ్, నవీన్, రామచంద్రం,సుప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ధూప, దీపా, నైవేద్య అర్చకుల సమావేశం

భీమారం/ మేడిపల్లి, ప్రభాతవార్త :

ఉమ్మడి మేడిపల్లి మండల ధూప, దీపా, నైవేద్య అర్చక సమావేశం మండలంలోని కల్వకోట గ్రామంలో గల శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆచి నరసింహ మూర్తి మాట్లాడుతూ అర్చకుల పై ఆలయ కమిటీ సభ్యుల తీరు, గత మూడు మాసల నుండి వేతనాలు రాక ఇబ్బంది అవుతుందని,



ప్రభుత్వం వెంటనే వేతనాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కనపర్తి శ్రీనివాసా చార్యులు, అనంత స్వామి శ్రీనివాస్ స్వామి, అశోకస్వామి, వీరభద్రయ్య, తొగిటి ప్రకాష్ తదితర అర్చకులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చకుంటే జూలై 9 నుండి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటాం

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి



**కోరుట్ల, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విధానాలకు వ్యతిరేకంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపులో భాగంగా ప్రాజెక్టులో అంగన్వాడీ ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొంటామని, ఐసిడిఎస్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్నందున ఐసిడిఎస్ ను శాశ్వత సంస్థగా అంగీకరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ పట్ల వివక్ష చూపుతున్న ఈ నేపథ్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమస్యల పరిష్కారానికి సమ్మెలో పాల్గొంటున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ ను శాశ్వత సంస్థగా ఏర్పాటు చేయాలన్నారు. ఐసిడిఎస్ కు పూర్తిస్థాయిలో బడ్జెట్ కేటాయించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 10 లక్షలు ఇచ్చి పదివేల పెన్షన్ ఇవ్వాలన్నారు. గ్రాట్యూటీ పిఎఫ్, ఈఎస్ఐ,అమలు చేయాలని, హెల్త్ కార్డులు ఇచ్చి అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బోనగిరి నరేష్ సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

-- లారీల హమాలీలో వాటా కల్పించాలని డిమాండ్

**వీణవంక, ప్రభాత వార్త:** తమకు కొండపాక మానేరు ఇసుక రీచ్ నుండి తమ గ్రామం ద్వారా వెళ్ళే ఇసుక లారీలో కొండపాక గ్రామస్తుల వలె లారీ హమాలీ పనిలో మాకు సగం రోజులు పని కల్పించాలని కోరుతూ బుధవారం గ్రామస్థులు లారీలను అడ్డుకొని బైఠాయించిన సంఘటన మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో జరిగింది. సమాచారం అందుకొన్న ఎస్ఐ ఆవుల తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని హిమ్మత్ నగర్ గ్రామస్థుల డిమాండ్ ను కొండపాక గ్రామస్తులతో మాట్లాడగా ఒక రోజు చర్చించు కోవడానికి సమయం అడగడంతో హిమ్మత్ నగర్ వాసులను వారింపజేసి లారీలను పంపించేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మా గ్రామం పురాతన కాలం నుండి అదే గ్రామ రెవెన్యూ లో కొనసాగు తుందని, మాకు మాట తప్పితే తిరిగి అడ్డుకుంటామని ఎస్ఐ కి వివ రించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గెల్లు మల్లయ్య, మాజీ సర్పంచ్ రాజవీరు, ఉప సర్పంచ్ రమేష్, దొండపాటి సంపత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జడల శ్రీకాంత్, గుంపుల గట్టయ్య లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి,కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయలను, 50మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ్మ పథకం ద్వారా మంజూరైన 50 లక్షల 5వేల రూపాయల విలువగల చెక్కులను బీర్ పూర్ మండల రైతు వేదికలో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందలనేది తన ఉద్దేశం అని పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. రోల్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తా. రోల్ల వాగు ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రాజెక్టుకుఅటవీ పర్యావరణ అనుమతుల విషయం లో ఆలస్యం కారణం అవుతుందని తెలిపారు.రాష్ట్ర ,కేంద్ర స్తాయి ఉన్నత స్థాయి అటవీ అధికారులు సువర్ణ,త్రినాథ రావు గార్ల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందనిఎంపీ అరవింద్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఇరిగేషన్ డిఇ, ఇఇ రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సెక్రటరీ రవి నాయక్ ఐఏఎస్ ని కలిశననీ,త్వరలో స్పష్టత వస్తుందని అన్నారు.ఎస్సీ ఏసి, ఎస్సిఐ ఎప అనుమతులు కావాలని అన్నారు.కనీస పరిజ్ఞానం లేకుండా కొందరు కావాలని రోల్లవాగు ప్రాజెక్ట్ పై రాజకీయం చేస్తున్నారని,రోల్లవాగు పూర్తి కోసం, రైతులకు న్యాయం కోసం కృషి చేస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు.బీర్పూర్ మండలానికి నాణ్యమైన వైద్యం కోసం 1 కోటి 50 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం చేపట్టామని,బాలికల కోసం కస్తూర్బా గాంధీ విద్యలయం మంజూరు చేయటం జరిగిందనీశాశ్వత భవన నిర్మాణం కోసం త్వరలో



నిధులు మంజూరు కు కృషి చేస్తానని అన్నారు. మండలం లో పేదలకు అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చే చేపిస్తా అని రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాల నియోజకవర్గముకు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తున్నానని అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగుతుందనీ పాఠశాల ఏకరూప దుస్తులు మహిళ సంఘాల ఆధ్వర్యంలో రూపొందుతున్నాయనీ మహిళ సంఘాల ఆర్థిక బలోపేతంకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ.గురుకుల విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం కోసం హాస్టల్ లలో డైట్ ఛార్జీలను పెంచడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కే డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో లచ్చాలు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు, నారపక రమేష్, సుశీన్, నరేందర్, రమేష్,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఉప సర్పంచ్ లు,నాయకులు,కార్యకర్తలు, అధికారులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త

## మహిళా సంఘాల యూనిట్ల పరిశీలన

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల్లో ఆయా గ్రామాల్లో సెర్ప్ ఐకేపీ ద్వారా మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న పలు యూనిట్లను బుధవారం రోజున పరిశీలించన్నడ జరిగింది. తాటిపల్లి అంతర్గం హస్నాబాద్ తదితర గ్రమాలకు చెందిన మహిళసభ్యులు హోటల్లు టీ పాయింట్ బిర్యానీ పాయింట్ లను పరిశీలించారు బ్యాంక్ లింకేజి స్త్రీనిధి గ్రామ సంఘం తదితర రుణాలతో ఇట్టి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్న తీరును పరిశీలించారు ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇంకా పలు యూనిట్లు పెట్టుకోవాడానికి ఆయా గ్రామాల్లో మహిళలు ముందుకు రావాలని ఆయా గ్రామాల్లో ఉన్న సెర్ప్ సిబ్బంది గ్రామ సంఘాల సహకారం అందివ్వడం జరుగుతుంది అని అలాగే జగిత్యాల అర్బన్ మండల సమాఖ్య సమావ్నేశ మండల సెర్ప్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది లోకోస్ యాప్, ఉల్లాస్ సర్వే, ఆడిటింగ్,ఇతర సెర్ప్ కార్యక్రమాలను చర్చించారు ఈ కార్యక్రమంలో ఎపియం వోదెల. గంగాధర్ సీ. సీ. పి. గంగారాం పి. రవీందర్ అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశావేనీ గంగజల కార్యదర్శి జమున తాటిపల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు నర్సమ్మ, పలువురు అర్బన్ మండల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు వి. ఓ. ఏ. లు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా మండల స్థాయిలో 10 వ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానములలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమంలో మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యంలో విద్య అందిస్తుంది అని గతంలో ఎన్నడు లేని విదంగా మంచి విద్యను అందించాలని శ్రీకారం చుట్టింది అని మీరు ఇలా బాగా చదివి ప్రభుత్వ పాఠశాలలకు పేరు తీసుకు రావాలని ప్రభుత్వ పాఠశాలల పేరు నిలపాలి మీలాంటి వారిని చూసి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గు చూపాలని ఆశిస్తున్నానన్నారు రాబోయే రోజులలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష ్యం అన్నారు విద్యార్థులకు బహుమతులు అందించిన ప్రాఫిట్ షా కంపెని యాజమాన్యాన్ని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో అర్బన్ మండల ఎంపీడీవో పాఠశాలల ఉపాద్యాయులు మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య గాజుల రాజేందర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ మాజీ యువజన నాయకులు గుండ మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బృహత్ ప్లాంటేషన్ కోసం భూపరిశీలన

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలంలోని రేచపల్లి గ్రామంలో బృహత్పల్లె ప్లాంటేషన్ చేసే భూమిని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్ బుధవారం పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ మదన్మోహన్, తాసిల్దారు వహీదోద్దిన్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్ ఫారెస్ట్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయునికి డాక్టరేట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినారు అనంతుల రవీందర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా పిఆర్టి యు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అభినందించారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 20వార్డులో బుధవారం 15 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి నిరంతర ప్రక్రియ. యావర్ రోడ్డు 1000 మీటర్ల వెడల్పు తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గొల్లపల్లి రోడ్డు వెడల్పు చేసుకున్నాం.పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పన కు కృషి చేయటం జరిగింది. జగిత్యాల పట్టణ అభివృద్ధి లో అందరూ ప్రజా ప్రతినిధులు పాత్ర ఉంది.పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం.పక్కా ప్రణాళిక తో భవిష్యత్ అవసరాల ను ఆలోచన చేసి పట్టణం అభివృద్ధి చేస్తాం..యావర్ రోడ్డు వెడల్పు కోసం కట్టుబడి ఉన్నాం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారనీ తెలిపారు..పట్టణంలో అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత పాటించాలని అధికారులది బాధ్యత వహించాల్సి ఉందని అన్నారు.యావర్ రోడ్డు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ అనుమల కృష్ణ హరి,అడువాల లక్ష ్మణ్,బాలే శంకర్, చెట్పల్లి సుధాకర్, క్యదసునాగయ్య,మహేందర్, ఏ ఈ అనిల్,గిరి,శరత్, ప్రభాత్,రాజ్ కుమార్,రవి శంకర్,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల పనులను వేగవంతం చేయాలి

-అధికారుల ఆదేశించిన కలెక్టర్ సత్యప్రసాద్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణం పథకంలో భాగంగా కొడిమ్యాల మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం రోజున ఆకస్మిక పరిశీలన చేశారు. అర్హులైన వారి ఇందిరమ్మ గృహాల పనులను వేగవంతం చేయాలని బేస్మెంట్ లెవెల్ పనులు పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఎంపీడీవో స్వరూప, ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఆర్ఐ కరుణాకర్, గృహ నిర్మాణ శాఖ డిఈలు, ఏఈ తదితరులు పాల్గొన్నారు.



## చలో నిజామాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

నిజామాబాద్లో ఈ నెల 29 న జాతీయ పశు బోర్డు కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న రైతు సమ్మేళనం ఆహ్వాన పత్రికను బుధవారం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు జిల్లా కార్యాలయం లో బీజేపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతుల దశాబ్ద కల సాకారం మైన సందర్భంగా ఈనెల 29న నిజామాబాద్ లో జాతీయ పశు బోర్డు కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి, మరియు రైతు సమ్మేళనం లో కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా పాల్గొంటారని ఈ కార్యక్రమానికి జిల్లాలోని రైతులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారి కోరారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాలువల తిరుపతి, జిల్లా నాయకులు రాగిల్ల సత్యనారాయణ, సుంకేట్ దశరథ రెడ్డి జిల్లా కార్యాలయం కార్యదర్శి జుంబర్తి దివాకర్ పట్టణ అధ్యక్షులు కోక్కు గంగాధర్ మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్ , ఆముద రాజు సిరికొండ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా పర్యటనను విజయవంతం చేద్దాం

## -రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ రఘు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త :

అమిత్ షా పర్యటనను విజయవంతం చేద్దాం పట్టణంలో పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ రఘు, బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్ లో రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని. నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా, ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, కోరుట్ల నియోజకవర్గం రైతుల పక్షాన,ప్రజల పక్షాన,



ధన్యవాదాలు తెలిపిన కై. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు వద్దేపల్లి శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక సదాశివ్, తుకారాం గౌడ్, ముత్యాల వెంకట్ రెడ్డి, దొనికెళ్ళ నవీన్, పీసు రాజేందర్ రెడ్డి, తీగల శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి, బాయ్ లింగారెడ్డి , గోపిడి శ్రీనివాస్ రెడ్డి, పంచారి విజయ్, బింగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, గోపి ప్రశాంత్, సుంచు రణధీర్, లవంగ శివ , భూమి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## మన మెట్‌పల్లి యాప్ ప్రారంభం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి కి చెందిన పలువురు యువకులు అభివృద్ధి చేసిన మన మెట్ పల్లి యాప్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్,కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌లు ఈసందర్భంగా మాట్లాడుతూ.. యువత కలిసి తీసుకున్న నిర్ణయం మన మెట్‌పల్లి యాప్ అని,ఈ మంచి ప్రయత్నాన్ని వారు ప్రశంసించారు.ఈయాప్‌ను మెట్‌పల్లి యువత గంగుల సాయి మాధవ్,రెగుంట శరత్,కోయల్కర్ అజయ్ కుమార్,రాజోజి జయదీప్,చెర్లపల్లి యువరాజ్ సంకల్పంతో అభివృద్ధి చేశారని తెలిపారు.ఈయాప్ లో బస్ టైంలు,మెటుపల్లి లో షాపులు, ఆర్డర్లు,టౌన్ మ్యాప్,ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, అప్డేట్లు – అన్నీ ఒకేచోట ఉంటాయని పేర్కొన్నారు.గూగుల్ ప్లే స్టోర్ లో ఈయాప్ అందుబాటులో ఉందని,త్వరలో మరిన్ని ఫీచర్లు రాబోతున్నాయి అని అన్నారు.అలాగే ఈక్రింది లింక్ ద్వారా అప్లికేషన్ డౌన్ లోడ్ చెసుకోవచ్చని తెలిపారు.

# పేదలకు వరం లాంటిది సీఎం సహాయనిధి

## కల్వకుంట్ల సుజిత్ రావు



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పేదలకు వరం లాంటిది సీ ఎం సహాయ నిధి మెట్ పల్లి పట్టణం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం 28 లక్షల 60000 వేల రూపాయల విలువ గల చెక్కులను కోరుట్ల నియోజకవర్గ గ్రామ,పట్టణ లకు చెందిన 52.లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావ్ మాట్లాడుతూ సి ఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. పేదవారు అత్యవసర చికిత్స పొందినా వారికి ఎంతో లబ్ది చేకూరుస్తుందని ఇది నిరుపేద కుటుంబాలు అప్పుల బారిన పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎక్కువ నిధులు కేటాయించిందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలు రైతులు ఆనందంగా ఉన్నారని సీఎం మహిళలకు ఉచిత ప్రయాణం, నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు భరోసా,భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారంఎన్నో పథకాల ద్వారా ప్రజలు లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్ నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్, మాజీ ఎంపిటిసి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్,మాజీ సర్పంచ్ బుడత సుదర్శన్,మాజీ ఎంపిటిసి సింగరపు అశోక్,కాంగ్రెస్ నాయకులు కల్లెద గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్ మొగలి రాజేందర్,తోగిటి నాగరాజు,ఎట్టెం మల్లేశ్,పిట్టల వెంకటేష్,శ్రీనివాస్,రెండ్ల వెంకటేష్,కనుక దినేశ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఘనంగా మహరాజ్ అమావాస్య వేడుకలు

మెట్‌పల్లి టౌన్ ప్రభాతవార్త:



మహరాజ్ అమావాస్య సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు వాసవి స్కూల్లో గల మహరాజ్ విగ్రహానికి పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి ఇట్టి కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి పాల్గొన్నారు కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోట సుమన్ కట్కం శంకర్ కార్యదర్శి ఎల్మీ రవి కోశాధికారి దొంతుల లక్ష్మీ నారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ దేవాలయ అధ్యక్షులు చాద సురేష్ విద్యా కమిటీ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్ వాసవి సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్ సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు చింత లవ కుమార్ యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్ పిఆర్వో పడిగెల శివకుమార్వాసవి క్లబ్ అధ్యక్షుడు కొండూరి రాజేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్ జొన్న శ్రీనివాస్ సాయిరామ్ కట్కూరి రాజు బండారి ప్రసాద్ బండారి గోపి మంచాల రాజేష్ కంభంపాటి మనీష్ నూనె నాగరాజు చిట్టిమిల్లి శ్రీనివాస్ ఎలగందుల సంతోష్ పిప్పరి చక్రధర్ ఆమెటి సందీప్ డి రమేష్ పాల్గొన్నారు.

## ఇందూర్‌కు తరలిరండి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా వస్తున్నారని 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖా మంత్రి వర్యులు అమిత్ షా,ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి గారికి,జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మల్లాపూర్ మండలం. కేంద్రం లో అధిక సంఖ్యలో రైతులు మరియు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్చార్జ్ పీసు రాజేందర్ మరియు ఓబిసి మండల అధ్యక్షుడు గజ్జి శీను మండల ప్రధాన కార్యదర్శి కాంతయ్య చారి వాకిటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వ్యాపారులు లైసెన్స్ కలిగి ఉండాలి

### -మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న షాపులను బుధవారం పరిశీలించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ..ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న షాప్ యజ మానులు,ట్రేడ్ లైసెన్స్ తప్పని సరిగా తీసుకొని వ్యాపారం చేసుకోవాలని సూచించారు.అలాగే ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,కొందరు వ్యాపారులు ఇండ్లలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా షాపులు నడపడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిని గుర్తించి నోటీస్ ఇవ్వడం జరిగిందని అటువంటి ఇళ్ళను కమర్షియల్ గా మార్చడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,నరేష్,అశోక్,పున్నం నాయక్, నర్సయ్య, మహిపాల్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండల పరిధిలోని రేణిగుంట మోయతుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పొలంపల్లి గ్రామ శివారులో పట్టుకొని ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎల్ యం డి ఎస్సై శ్రీకాంత్ బుధవారం తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తే జైలు కే అన్నారు.

## రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎరువుల సరఫరా పై కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో అవసరమైన స్టోరేజి అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్ లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేర విక్రయం చేశారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉంది వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని



కలెక్టర్ ఆదేశించారు.బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు, ప్రతి షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

### ఎంపిడిఓ వాజీద్ ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని లాల్సింగ్ తండా గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావొస్తుందని మండలంలోనే త్వరగా ఇంటి నిర్మాణం చేస్తున్న లబ్దిదారు భూక్య కమల రాంరెడ్డిని ఎంపిడిఓ వాజీద్ అభినందించారు, ఇల్లు నిర్మించిన తీరును మేస్త్రిని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం నుండి వచ్చే బిల్లు పూర్తిగా అందుతుందని ప్రభుత్వ ప్రజాపాలనలో మండలంలో మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లలో త్వరగా నిర్మించిన మండలంలోనే మొదటి ఇల్లు అని అన్నారు మిగులు పనులను కూడా పూర్తిగా చేసి మండలానికి ఆదర్శనంగా నిలవాలని ఎంపిడిఓ వాజీద్ అన్నారు ఇట్టి ఇంటి పరిశీలనలో పంచాయితీ కార్యదర్శి ఉస్మాన్ ఉన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఎమర్జెన్సీ దినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు నిరసన తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ వరకు నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్ ,అల్లాడి రమేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ ,ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ ,కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ ,సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి ,ఓబిసి మోర్చా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి పల్లం అన్నపూర్ణ ,జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్ ,బందారపు లక్ష్మారెడ్డి , ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ ,జిల్లా కార్యదర్శి గజ బింకర్ చందు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్ , వెంకటేశ్వరరావు , అంజా గౌడ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూలకంటి అఖిల్ ,మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష ,ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ,రుద్రంగి మండల అధ్యక్షులు వేణుగోపాల్ ,వీర్నపల్లి మండల అధ్యక్షులు లకుపతి నాయక్ ,వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ,కొనరావుపేట్ మండల అధ్యక్షులు మీరాల్కర్ బాలాజీ ,ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు రామచంద్రం రెడ్డి ,ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల క్రాంతి , గంభీరావుపేట్ మండల అధ్యక్షులు కోడి రమేష్ ,చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్ ,వేములవాడ రూరల్ అధ్యక్షులు పరమేష్ ,సిరిసిల్ల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వైశాలి ,రాష్ట్ర పదాధికారులు ,జిల్లా పదాధికారులు వివిధ మోర్చాల నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సభలోవీర్నపల్లి భాజపా నాయకులు,

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం రోజు అంబేద్కర్ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ నాటి కాంగ్రెస్ పార్టీ 25 జూన్ 1975 న నిర్బంధాలను లెక్క చేయకుండా నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదురించి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడిన త్యాగాధనులకు జోహార్లు అర్పించే ఎమర్జెన్సీ వ్యతిరేక దినం ఫ్లే కార్డుల ప్రదర్శన ర్యాలీకి వీర్నపల్లి మండలం నుండి వెళ్లిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్ పతి నాయక్, పిట్ల నాగరాజు, మాలోత్ ప్రకాష్ నాయక్, బోడ వెంకట్, భట్టు పిర్యా, బానోత్ తిరుపతి నాయక్ వెళ్లడం జరిగింది

## శాంతినగర్ లో వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని శాంతినగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఉండడానికి ఇల్లు లేని పేద ప్రజల కల సాకారం అయ్యే విదంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బానోత్ రాజు నాయక్ అన్నారు ఈ సందర్బంగా శాంతినగర్ గ్రామానికి మంజూరైనా 7 ఇందిరమ్మ ఇండ్లను బుధవారం రోజు మండల ఎంపిడిఓ వాజీద్ తో కలసి పరిశీలించారు గ్రామనికి మంజూరైనా మొత్తం ఇండ్లు బేస్ మీట్ దశలో ఉన్నాయని లబ్దిదారులు వర్షాకాలం వస్తున్నా దృశ్య ఇంటి నిర్మాణానికి



కావలసిన ప్రతి మెటీరియల్ సమకూర్చుకొని ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలనీ ఎంపిడిఓ లబ్దిదారులతో మాట్లాడారు ప్రభుత్వ నిర్దేశిత గడువులోపు ఇండ్ల నిర్మాణం చేయాలనీ లబ్దిదారులు బానోత్ భార్గవి మున్సింగ్, గుగులోతు నిర్మల గోపాల్ తో అన్నారు కార్యక్రమంలో ఏ ఎం సి భూక్య సంతోష్ నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రకాష్ నాయక్,పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ రెడ్డి, లక్కకుల తిరుపతి, రాంరెడ్డి ఉన్నారు

## లోయర్ హైయర్ డ్రాయింగ్ పోటీల మెమోల పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ ప్రభుత్వ పాఠశాల లోయర్ హయ్యర్ డ్రాయింగ్ పోటీల ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బుధవారం ప్రధానోపాధ్యాయురాలు శారద మెమో లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పరీక్షలు రాయడానికి అర్హత కేవలం ఎనిమిదవ తరగతి చదివే పిల్లలనుండి డిగ్రీ పీజీ వరకు చదివే పిల్లలు వరకు అర్హులు భవిష్యత్తులో ఇట్టి పరీక్షలలో పాసైన వారు 18 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రభుత్వ పరీక్షల విభాగము హైదరాబాదు వారు నిర్వహించే డ్రాయింగ్ టీచర్ ట్రైనింగ్ చేయడానికి అర్హులు అవుతారని తెలిపారు. టీచర్ ట్రైనింగ్ పాస్ అయిన తర్వాత ప్రభుత్వ డ్రాయింగ్ మాస్టర్స్ ఉద్యోగం పొందవచ్చు అన్నారు . టైలరింగ్ ఎంబ్రాయిడరీ పరీక్షలు కూడా ఇట్టి నిబంధనలు వర్తిస్తాయన్నారు . క్రాఫ్ట్ టీచర్ ప్రభుత్వ ఉద్యోగం పొందడానికి అర్హులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులకు వసూలు పడుతున్న బాలమిత్ర విద్య సంస్థలు బ్యాన్ చేయాలి

ముస్తాబాద్,ప్రభాత వార్త:

అక్రమంగా పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ.... ముస్తాబాద్ మండల కేంద్రంలోని బాలమిత్ర ప్రైవేట్ పాఠశాలను తన సొంత ఇంటిని పాఠశాలగా మార్చుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇదే కాకుండా బాలమిత్ర పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను ఎస్ బి ఐ వినియోగదారుల సేవా కేంద్రంలో నిలువ ఉంచరని సమాచారం మేరకు అందులో పనిచేస్తున్న వర్కర్ ను అడగగా అవి బాలమిత్ర పాఠశాలకు సంబంధించిన పుస్తకాలని స్పష్టంగా వివరించారు. ఇలా అక్రమంగా ఫీజుల దోపిడీకి తల్లిదండ్రుల నుండి అక్రమ వాసులకు పాల్పడుతున్న బాలమిత్ర పాఠశాలలను సీజ్ చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ డిమాండ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెతుకు అజయ్, నాయకులు అభి పాల్గొన్నారు.




## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




మండలములోని పెద్ద లింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ,7వ ,8వ,9వ,10,వ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను బుధవారం సత్కరించారు.ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్న పిల్లలను తల్లిదండ్రుల సమక్షంలో షాలువాతో సత్కరించి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు అందించారు.మాజీ సర్పంచ్ ఒల్లాద్రి రాజ మహేందర్ రెడ్డి నగదు అందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి,గొల్ల మల్లారెడ్డి, ఉపాధ్యాయులు కొమ్ము రమేష్, రొండ్ల జగన్ మోహన్ రెడ్డి, కొండా రమేష్, సూరంపల్లి శ్రీనివాస్, ఉమారాణి, జోగులా పూర్ణిమ, సాంద్రకారి రాజు, చిలుక రోజా,కుర్ర అంజలి మరియు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు

**-పాఠశాలలకు రెగ్యులర్‌గా ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఎలిగేడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్‌లతో విద్యపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రస్తుత విద్యా సంవత్సరంలో 90 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎలిగేడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్ లతో విద్యపై సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విద్యా సంవత్సరం ప్రారంభం లోనే లక్ష్యాలను నిర్దేశించుకొని



వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం పాఠశాలలో 15 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు.ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. 90 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యం తో పని చేయాలని, దీనికి అనుగుణంగా అవసరమైన ప్రణాళికలను పాఠశాల పరిధిలో సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిసిడిఓ కవిత, పీఎం షేక్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



డ్రగ్స్ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా గోదావరిఖనిలో మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలతో జీవితం నాశనం అవుతుందని, మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మాదకద్రవ్యాలకు ఒకసారి దీనికి బానిసలు అయితే ఎలాంటి నేరాలకు పాల్పడడానికైనా వెనకాడరని అన్నారు.విద్యార్థులందరూ చెడు అలవాటులకు అలవాటు పడకుండా తమ భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే చదువుపైన దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీచర్లు, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడి హేయమైన చర్యదాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డిపై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు దాడికి పాల్పడటం హేయమైన చర్యని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్‌గౌడ్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్,జిల్లా కార్యదర్శి నారాయణ దాసు అశోక్ తీవ్రంగా ఖండించారు. తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడనే నెపంతో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడ్డట్లు తెలుస్తుందని, ఈ ఘటనకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారిధిగా నిలుస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జరిగే లోపాలను ఎత్తిచూపడం జర్నలిస్టుల విధి అని అన్నారు.జర్నలిస్టులు కావాలని తప్పుడు వార్తలు రాస్తే లీగల్‌గా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ,వారిని భయభ్రాంతులకు గురి చేసే విధంగా భౌతిక దాడులకు దిగడాన్ని సహించేది లేదన్నారు.జర్నలిస్టు శ్రీకాంత్‌రెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు

## రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ సీఎం కేసీఆర్ నీళ్ల దేవుడు**

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విలేఖరుల సమావేశము.. పాల్గొన్న మాజీ జడ్పీ ఛైర్పర్సన్ శ్రీమతి దావ వసంత సురేష్ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూఎందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ సంబరాలు..రెండు సార్లు రైతు భరోసా, రుణమాఫీ, రైతు కూలీలకు 12000, కౌలు రైతులకు రైతు భరోసా,మీ హామీలో వడ్లకు బోనస్ ఇస్తామని కేవలం సన్న వడ్లకు అరకొరగా ఇచ్చి 519 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా.. రైతులను నిండా ముంచినందుకా మీ సంబరాలు....కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎల్లకాలం కరువు లో కూడా నీళ్లు అందించాలని దృఢ సంకల్పం తో ప్రాజెక్టు నిర్మించారని పేర్కొన్నారు..ఒక్క చెక్ డ్యామ్, చెరువులు తవ్వడం లేదు..సీఎం గారికి, అడ్వైజర్ గారికి బనకచర్ల, దేవదుల ప్రాజెక్టు ల గురుంచి,, గోదావరి, కృష్ణ బేసిన్ ల గురుంచి కూడా తెల్వదు.. అవి ఎక్కడున్నాయో తెల్వదు...కేవలం గోదావరి నీళ్లు చంద్రబాబుకు అప్పాజెప్పడానికి ప్రజల దృష్టి మరలించడానికి సంబరాల...మన ఎంపీ గారు జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గలకు ఏమి చేసింది లేదు.. పసుపు బోర్డు విషయంలో...కేంద్రమంత్రి బండి సంజయ్ గారు సెంట్రల్ వాటర్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ను వక్రీకరించి... తుమ్మిడి హట్టీ ద్వారా నీళ్లు వస్తాయని చెప్తారు.. కేంద్రం ద్వారా 152 మీటర్ల ఎత్తుతో పర్మిషన్ తీసుకోని రండి మీకు సన్మానం చేస్తాం...సీఎం రేవంత్ గారు పిచ్చి మాటలు, బూతు పురాణం బందు చేయండి.. బనక చర్ల ప్రాజెక్టు విషయంలో సహకరిస్తాం...కోరుట్ల నియోజకవర్గం లో 50 ట్రాన్స్ఫార్మర్లు, రైతుల మోటార్లు కాలిపోయాయని పేర్కొన్నారు..రైతులకు ఎగొట్టిన రైతు భరోసా, రుణమాఫీ, మరియు ఎగొట్టిన అన్ని ఇవ్వండి మీతో సంబరాల్లో పాల్గొంటాం...ఈ కార్యక్రమంలో మారు సాయి రెడ్డి, దారిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బెస్ట్ అవైలబుల్ స్కీం పెండిరగ్ బకాయిలు విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. దళిత గిరిజన విద్యపైన రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థుల తల్లిదండ్రులతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థినీ విద్యార్థులకు 3 సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని, ఫీజులు కట్టమని, పుస్తకాలు,బట్టలు కొనమని ఎంతో మనోవేదనకు యాజమాన్యాలు గురిచేస్తున్న అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.రాష్ట్ర మంత్రులు కానీ, జిల్లా కలెక్టర్ కానీ, ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని అన్నారు.విద్యార్థులకు విద్య అందించుటకు ఇప్పటికైనా పెండింగ్ బిల్లును విడుదల చేసి ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలో జాయిన్ చేయించి బట్టలు పుస్తకాలు అందించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్ మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థుల సమస్యల పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు సురేష్, లావణ్య రమేష్, శ్రీనివాస్, రవి, సంతోష్, గీత,వినోద్ తదితరులున్నారు.

## సింగరేణి సిఅండ్ఎండికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ లేఖ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌కు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లేఖ రావారు.సింగరేణి సంస్థ ఇటీవల జారీ చేసిన నైని బ్లాక్ కోల్ ప్రాజెక్ట్ కోసం ఎస్ అండ్ పిసి సర్క్యులర్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా నైని బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి విజయవంతంగా ప్రారంభమైన సందర్భంగా ఐఎన్‌టియుసి తరుపున అభినందించారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బందిని ఒడిశాలోని నైని ప్రాజెక్ట్‌కు బదిలీ చేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పెరిగిన కుటుంబ బాధ్యతలు, పిల్లల విద్య, వృద్ధుల సంరక్షణ వంటి అనేక అంశాల మధ్య తెలంగాణ ప్రాంతంలోనే సంవత్సరాలుగా శ్రద్ధగా పని చేస్తున్న పర్మినెంట్ సిబ్బందిని ఈ విధంగా దూర ప్రాంతాలకు బదిలీ చేయడం అన్యాయమని తెలిపారు.గత దశాబ్దకాలంగా ఎస్అండ్‌పిసి విభాగంలో కొత్తగా నియామకాలు జరగకపోవడం వల్ల ఇప్పటికే సిబ్బంది కొరత ఏర్పడిరదని,ప్రస్తుతం ఔట్సోర్సింగ్ ద్వారా కార్యకలాపాలు కొనసాగిస్తున్న దుస్థితిని ఆయన గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో నైని బ్లాక్ కోల్ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించి, ప్రాజెక్టుకు ప్రత్యేక భద్రతా బలగాన్ని ఏర్పాటు చేయాలని,ప్రస్తుత సిబ్బందిపై మరింత భారం మోపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడేలా, సంస్థ కార్యకలాపాల సమర్థతకు భంగం కలగకుండా మానవీయ దృష్టితో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## సిఐటియు సమ్మెనోటీసు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం రైల్వే సి అండ్ ఎం వేగన్ వర్క్ షాప్ ఇన్‌ఛార్జి ఎడిఎంఈ మల్లికార్జున్ రావు, ఎస్ఎస్ఈ పాండు, రామగుండం రైల్వే స్టేషన్ మేనేజర్‌లకు సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే క్యాజువల్, కాంట్రాక్ట్, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.బిక్షపతి, కోశాధికారి ఎం.రామాచారి మాట్లాడుతూ జ్యూలై 9న దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లరద్దు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను నిలిపివేయాలని,కనీస వేతనాన్ని రూ26వేలుగా నిర్ణయించాలని, కనీస పెన్షన్ 9వేలు, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, ఈఎస్ఐ వర్తింపజేయాలని, రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నేషనల్ ఎస్సెట్ మాన్కిటెజేషన్ పైప్ లైన్ (ఎన్ఎంపి) పేర రైల్వేలకు ఉన్న స్థిరాస్తులను ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు కట్టబెట్టే చర్యలను నిలిపివేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జరుగబోతుందనని తెలిపారు.సమ్మెలో రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులు,పర్మినెంట్ కార్మికులు,కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండి.యాసిన్, ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, కోశాధికారి కనుగుంట్ల తిరుపతి, లాలు నాయక్, వినోద్ తదితరులున్నారు.

## జూలై 9 సమ్మెను జయప్రదం చేయండి

**ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా జూలై 9 సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీల జాయింట్ సమావేశం గోదావరిఖనిలో జీఎల్‌బికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక వర్గానికి నష్టదాయకంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, ఈ నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు పోరాడాలని, జూలై 9న జరుగు అఖిలభారత సమ్మెలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అన్ని బావులపై గేట్ మీటింగ్స్, సమ్మె నోటీస్‌లు ద్వారా కార్మికుల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు జే.సీతారామయ్య, ఈదునూరి నరేష్, రామకృష్ణ, గౌని నాగేశ్వరరావు, టి.శ్రీనివాస్, మేకల రామన్న, సంతోష్,దేవన్న నర్సింగ్,ఆకుల వెంకన్న, బి.అశోక్,రాసుద్దిన్, బ్రహ్మానందం,ఎన్.సంజీవి,ఐ.రాజయ్య,సదానందం పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లో వారం రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కరీంనగర్ కమీషనరేట్ లోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో సిపి గౌష్ ఆలం మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా పలు పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతి ఏటా జూన్ 26న ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, హైదరాబాద్ లోని తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు చేశారు. ఈ



సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, విద్యాశాఖ, వికలాంగులు,సీనియర్ సిటిజన్లు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం,తెలంగాణ అకాడ మీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సహకారంతో "నషా ముక్త్ భారత్ అభియాన్" కింద రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ముఖ్యంగా యువత , విద్యార్థులలో మాదకద్రవ్య వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజాభాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 20 నుండి 26 వరకు అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నందున కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన, ప్రచార కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అందించిన పలు పోస్టర్లను బుధవారం పోలీస్ కమీషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్విన్, సీసీ ఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ శాఖ పెయింటింగ్ పోటీలు

ఎస్సై సందెబోయిన శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్‌లోని టిజి మోడల్ స్కూల్‌లో బుధవారం రోజున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాల నిర్మూలన, సరఫరా లింక్ విచ్ఛిన్నం చేయండి" అనే అంశంపై పెయింటింగ్ పోటీని నిర్వహించినట్లు ఎస్సై సందెబోయిన శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు ఇట్టి పెయింటింగ్ పోటీలో చురుకుగా పాల్గొని, ఆలోచింపజేసే, ప్రతిభావవంతమైన కళాకృతుల ద్వారా వారి సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ పిఎస్ఐ సాయికృష్ణ, అధ్యాపక తదితరులు పాల్గొన్నారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కేవలం చదువు, క్రమశిక్షణ, భవిష్యత్ ప్రణాళిక, ప్రయత్నాలపైన మాత్రమే దృష్టి పెట్టాలని, పెయింటింగ్ పోటీలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులను ఎస్సై అభినందించాను. ఈ కార్యక్రమానికి మంచి స్పందనతో బాటు మాదకద్రవ్య పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాల గురించి, జరిగే అనర్థాల గురించిన అవగాహన కల్పించడంలో అర్థవంతమైన అడుగుగా పనిచేసిందన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం లో పలువురి చేరిక

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం అంబేద్కర్ మండలాధ్యక్షుడు అంతడుపుల సతీష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు క్యా దాసి ప్రభాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు దేవుని కిష్టయ్య తో పాటుగా 50 మంది సభ్యులు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం చేరారు వారికి జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శాలువాలతో ఆహ్వానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవునూరి కృష్ణయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు అంబేద్కర్ ఆశయాలు కొరకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బొజ్జ రవి మైసాని మనోహర్ నియోజకవర్గం అధ్యక్షులు మెరుగు శ్రీనివాసు మండలాధ్యక్షులు సతీషు ప్రధాన కార్యదర్శి ఓదెలు సీనియర్ నాయకులు భాస్కర్ బొజ్జ సుధాకర్ బుజ్జ రాజయ్య కళ్యాణ్ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర అశోక్ లింగస్వామి తిరుపతి సురేష్ రాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఎన్నికల కోలాహాలం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమే కాకుండా ప్రజా సంక్షేమంలో ప్రధాన భూమిక పాత్రపోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ఎన్నికల నిర్వహణ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల నిర్వాహణ ఒక గొప్ప అధ్యాయమని అన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించడానికై ఒక ప్రత్యేక కమీషనను ఏర్పాటు చేయడం జరిగినదని ఆ కమీషన్ ద్వారానే వివిధ ప్రాంతాలలో ఎన్నికల నియమావలిని రూపొందించి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజా స్వామ్య విలువలను పరిరక్షించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికల ద్వారానే ప్రజలు వారికి కావల్సిన వసతులను నచ్చిన నాయకుని ఎన్నుకొని సమకూర్చుకుంటారని, అమూల్యమైన ఓటును వేస్తారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం కూడా పాఠశాలలోని విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి ఎన్నికలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. విద్యార్థుల్లో ఎన్నికలకు సంబందించిన విషయాలను తెలియపర్చడానికి, విస్తృతంగా అవగాహన కల్పించడానికై ఎన్నికల వాతావరణం తలపించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత విద్యార్థుల అద్భుత విజయం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని జ్యోతినగర్, పారమిత ఎక్స్ ప్లోరిక ఇంటర్నేషనల్ స్కూల్ కి చెందిన 6వ తరగతి విద్యార్థులు ఇటీవల ప్రకటించిన కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభను కనబరిచారు. "ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అంతర్జాతీయ స్థాయిలో సగటు 33వ స్థానం సాధించారు" విద్యార్థులందరూ ప్రతి సబ్జెక్టుల్లో 95శాతం కంటే ఎక్కువ స్కోర్ సాధించారనీ పాఠశాల ప్రిన్సిపాల్ శర్మిష్ఠ తెలిపారు. పాఠశాల చైర్మన్ డా. ఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ "ఈ విజయంతో కరీంనగర్ విద్యార్థుల ప్రతిభ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు. ఇది కేవలం విజయం కాదు చరిత్ర!" అని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో విజయోత్సవం నిర్వహించారు. విజేతలందరికీ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు, టీచర్లు, మేనేజ్మెంట్ సభ్యుల సమక్షంలో విద్యార్థుల విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, ప్రాచి, అనూకర్ రావు, వినోద్ రావు, రమణ, వి యు యం. ప్రసాద్, హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వెల్ది పీహెచ్సీ డాక్టర్ వెంకటేష్

మానకొండూర్ ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వెంకటేష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమల కాటు ద్వారా డెంగ్యూ, మలేరియా అంటే విష జ్వరాలు వస్తాయి కాబట్టి ఇంటి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ లేకుండా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటి కిటికీలకు దోమ తెరలు వాడాల్సిందిగా సూచించారు. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రజలు అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ రామనాథం, పిహెచ్ఎన్ రుద్రమ దేవి, ఏఎన్ఎం స్వప్న, ఆశ వర్కర్లు అంజలి, భాగ్య పాల్గొన్నారు.

## ఆంటీ ఎమర్జెన్సీ పోరాట యోధులకు మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు సన్మానం

శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన ఆంటీ ఎమర్జెన్సీ పోరాట యోధులు భూపతి కృష్ణమూర్తి, చింతి రెడ్డి రవీందర్ రెడ్డికి బుధవారం కరీంనగర్ లో జరిగిన ముఖ్య కార్యక్రమంలో మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడారు 1975-1977 ఎమర్జెన్సీ కాలము లో ఇందిరా గాంధీ నిరంకుశ పాలన ప్రజలను భయాందోళనకు గురిచేసి ఈరోజుతో 50 సంవత్సరాలు దాటిన సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆంటీ ఎమర్జెన్సీ పోరాట యోధులు గౌరిశెట్టి రాజమోళి గౌరిశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ గనిని సందర్శించిన డిఎంఎస్ ఎలక్ట్రికల్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిని డిఎంఎస్ ఎలక్ట్రికల్ కోమల్ చౌదరీ బుధవారం సందర్శించారు. మొదట గని ఏజంట్ కార్యాలయంలో వివిధ సీమ్, ప్యానల్, యంత్రాల వివరాలను ప్లాన్ల ద్వారా పరిశీలించారు. గని ఉత్పత్తి, ఉత్పాదకతను, గనిలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి వివరించారు. తదనంతరం గనిలోని 1వ సీమ్ సిఎం 1 సెక్షన్‌ను తనిఖీ చేసి, తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గని ఏజంట్ సి. శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్, గని మేనేజర్ బి. మల్లేశం, ఇన్‌ఛార్జి గ్రూప్ ఇంజనీర్ ఎ. ఓదెలు, రక్షణాధికారి ఎం. మల్లేష్, గని ఫిట్ ఇంజనీర్ డి. రాకేష్, సెక్షన్ ఇన్‌ఛార్జి వెంకటేష్, జిఎంఎంసిఓ ఇన్‌ఛార్జి డి. రాకేష్, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారి కె. కొమురయ్య, వెంటిలేషన్ అధికారి, గని వర్క్స్ మైన్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులున్నారు.

# ఈనెల 27న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

-- టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి



కమలాపూర్, ప్రభాత వార్త: తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి పిలుపు మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి ఉపాధ్యాయులకు, విద్యాభిమానులకు పిలుపునిచ్చారు. కమలాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాటూరి శివ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి మాట్లాడుతూ విద్యా కార్పోరేటీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని, పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్ లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్ లో కనీసం 20 నిధులు విద్యకు కేటాయించాలని, రాష్ట్రంలో విదేశీ ప్రైవేటు విశ్వ విద్యాలయాలను అనుమతించకూడదని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిని రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు గొడిశాల రమేష్, బైరోజు వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఉజ్జేతుల రాజు, ప్రధాన కార్యదర్శి లకుమ్ భాస్కర్, ఉపాధ్యాయులు రాములు, లక్ష్మణ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కపిల్ విద్యా వారధి స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థిని




జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరం 10వ తరగతి చదివి మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన గిరవేన స్పందన ఇటీవల కపిల్ చిట్ ఫండ్ వారి ఆధ్వర్యంలో జరిగిన టాలెంట్ టెస్ట్ రాసి ఉన్నత మార్కులు పొంది "కపిల్ విద్యా వారధి"" కి ఎంపిక అయ్యింది. కపిల్ విద్యా వారధికి ఎన్నిక కావడంతో కపిల్ చిట్ ఫండ్ వారు గిరవేన స్పందన ఎంత వరకు చదివితే అంత వరకు ఏ కోర్సు చదివితే ఆ కోర్సులకు సంబంధించిన ఫీజులను మొత్తం చెల్లిస్తుంది. ఈ సందర్భంగా స్పందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య, మండల విద్యాధికారి మంతెన హేమలత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బండారి రజిత, మార్కెట్ కమిటి డైరెక్టర్ తాళ్ళపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు గిరవేన శ్రీనివాస్, కల్లెపెల్లి జంపయ్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని స్పందనను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల శ్రద్ధ, విద్యార్థుల కృషి వల్ల పదవ తరగతిలో కోరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్పందనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదవాలని అన్నారు. గిరవేన స్పందన మాట్లాడుతూ తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన బోధనే కారణమని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్ జూనియర్ జాతీయ హాకీ జట్టుకు మేఘన, సంతోషినీల ఎంపిక



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: సబ్ జూనియర్ జాతీయ హాకీ జట్టుకు హుజురాబాద్ పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారినీలు తాళ్లపల్లి మేఘన, జంపాల శివ, సంతోషినీ లు ఎంపికైనట్లు హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, సెక్రటరి బొడిగె తిరుపతి లు తెలిపారు. గత నెల హైదరాబాద్ లోని రైల్వే స్టేడియంలో నిర్వహించిన సబ్ జూనియర్ ఉమెన్ జాతీయ స్థాయి ఎంపిక పోటీలో మంచి ప్రతిభ కనపరిచినందుకు వీరిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గుడ్డేలుగుల సమ్మయ్య, హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు యూసఫ్, భూసారపు శంకర్, వేముల రవి కుమార్, సాదుల శ్యాం సుందర్, రాజేష్, సాయి కృష్ణ, ప్రదీప్, కే. రాజేష్, విక్రం, కోచ్ విక్రమ్, వినయ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## సివిల్ జడ్జిగా ఎంపికైన మానస కు ఘన సన్మానం



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై నహుజురాబాద్ పట్టణానికి చెందిన బత్తుల మానస ను ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు బుధవారం హుజురాబాద్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనము నుండే చదువు మీద పట్టు ఉండి ఉన్నత లక్ష్యం నెరవేరాలని ఎంతో కష్టపడి సివిల్ జడ్జ్ గా ఎంపిక కావడం హుజురాబాద్ ప్రాంతానికి గర్వకారణం అని, ప్రతి వ్యక్తి ఉన్నత లక్ష్యంతో చదివితే ఏదైనా సాధించవచ్చుని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆమె అభివృద్ధికి తోడ్పడిన మామ బత్తుల మనోజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు పాక సతీష్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డిటిఎఫ్ నాయకులు పి. ఈశ్వర్ రెడ్డి, రుద్రారపు కుమార్, పసుల స్వామి, తూము వెంకట రెడ్డి, టి. మాధవ రావు, సందెల వెంకన్న, తాళ్లపల్లి అమరేందర్, అంబాల రవీందర్, చందర్, సత్యరాజ్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త పట్ల పిల్లలకు అవగాహన సదస్సు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: రేపటి పౌరులైన పిల్లలకు తడి, పొడి చెత్త పట్ల అవగాహన ఉండాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కేరళ హైస్కూల్, శస్త్ర స్కూల్ లలో పిల్లలకు తడి, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త వేరు చేయడం వల్ల కలిగే లాభాలు వివరించారు. స్వచ్ఛ హుజురాబాద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎంఈఓ తో అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాద్యాయులు జార్జ్ విన్సెంట్, నేరెళ్ళ వేణుమాధవ్, సతీష్, సంగీత, మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, జూనియర్ సహాయకులు రాజయ్య, సానిటరి జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేరే పాఠశాల పేరుతో మోసం చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ లో అనుమతులు లేకుండా వేరే పేరుతో పాఠశాల నడిపిస్తూ మోసం చేస్తున్న విద్యాసంస్థ పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శ్రీ కాకతీయ పేరుతో అనుమతి ఉండి శ్రీ చైతన్య పాఠశాల అంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులను మోసం చేసే వారిపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపన పోవడం లేదని మండిపడ్డారు. అంతే కాకుండా వేరే చోట్లో పుస్తకాలు, బుక్కులు తమ ఉపాధ్యాయులచే అమ్మిస్తున్నారని అన్నారు. ఈ తాతంగంపై హుజురాబాద్ ఎంఈఓ నీ ఫోన్ లో వివరణ అడగగా హుజురాబాద్ లో శ్రీ చైతన్య లేదని చెప్పారు. ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారి పత్రికా ముఖంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మండల విద్యా శాఖ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.




## హైద్రాబాద్ 27న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయండి.. డిటిఎఫ్




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం ఈ నెల 27న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అన్నారు. బుదవారం జిల్లా పరిషత్ పాఠశాల కోరపల్లిలో హైద్రాబాద్ ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25జివో నిబంధనలను రద్దు చేయాలని, విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణను అరికట్టి ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను అభివృద్ధి పర్చుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రాష్ట్రంలో విదేశీ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలను అనుమతివ్వకూడదని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని, విద్యా రంగానికి 20శాతం బడ్జెట్ కేటాయించాలని నరహరి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న 30వేల పాఠశాలలను అభివృద్ధి చేసి, ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 27న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిసునతన్న ధర్నాకు విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు వేణుమాధవ్, పాఠశాల ప్రధానోపాద్యాయులు సమ్మయ్య, డిటిఎఫ్ నాయకులు పి రాజయ్య, రాజు, కుమారస్వామి, రవికాంత్‌రాజు, పద్మ, విజేందర్ రెడ్డి, సంపత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రేటర్ కమీషనర్ ఆర్ వి కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సామాజిక కార్యకర్త.. శ్రీకాంత్




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ప్రయోజకులను చేసే మహోన్నత కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని అప్పటి కలెక్టర్, ప్రస్తుత గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ ఆర్‌వి కర్ణన్ సమర్దవంతంగా పూర్తిచేసారని జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ కలిసి పూల మొక్కను అందజేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దళిత జీవితాలలో వెలుగులు నింపేందుకు హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలేట్ ప్రాజెక్టుగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని సమర్ధవంతంగా పూర్తి చేసిన కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అని, దళితులు ఆయనను ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటారని, దళితబందు నిధుల విడుదలలో కర్ణన్ వేగవంతం చేసి, వేలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చిన వ్యక్తి కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అని, ఆర్ వి కర్ణన్‌కు శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనాథ, పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**ఐసిపిఎస్ కార్యకలాపాలపై సమీక్ష**
**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



జిల్లాలోని అనాథ, పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐసిపిఎస్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బాలసదనంలో ప్రస్తుతం 60 మంది పిల్లలు ఉన్నారని, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరిని పాఠశాలలో ఎన్ రోల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అవసరమైన పరుపు, బట్టలు, ఇతర సామాగ్రి కొనుగోలు ప్రతిపాదనలు సమర్పించాలని వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. బాల సదనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత స్నాక్స్ అందించడం, ఎంగేజ్ చేయడం వంటి ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. బాలసదనం లో పిల్లలకు మంచి ఆహారం మెనూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం వేగవంతంగా పూర్తి చేయాలని, ఫెన్సింగ్ పనులు చేపట్టాలని అన్నారు. జిల్లాలో అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనాథలు, పాక్షిక అనాథలను గుర్తించి వారికి విద్య అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ నుంచి వచ్చే అనాథ, పాక్షిక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కస్తూరిబాగాంధీ విద్యాలయాల్లో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అనాథ పిల్లలకు సంబంధించి ఏవైనా ఆస్తులు ఉంటే అవి అన్యాక్రాంతం కాకుండా పిల్లల పేరు మీద రిజిస్టర్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐసిపిఎస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించాలని, అనాథ పిల్లలు, పాక్షిక అనాథ పిల్లల, బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు. ఆడపిల్ల పుడుతుంది అనే కారణంతో జరిగే అబార్షన్ లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమఅధికారి వేణుగోపాల్‌రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ పోర్టల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ -పోగొట్టుకున్న, చోరికి గురైన 120 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో**
**(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం కమిషనరట్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బాబు రావు నేతృత్వంలో రామగుండం కమిషనరేట్ సిసిఎస్, ఐటి సెల్ బృందాలు పోగొట్టుకున్న, చోరీకి గురైన సుమారు రూ 18లక్షల విలువజేసే 120 మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని బుధవారం సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి అంబర్ కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి చేతుల మీదుగా సెల్‌ఫోన్‌లను తిరిగి బాధితులకు అప్పగించారు. సిపి మాట్లాడుతూ దొంగతనం కాబడిన కానీ లేదా, పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల ఆచూకీ కోసం సిసిఎస్‌తోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 6683 సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా, ఇందులో ఇప్పటి వరకు 2020 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని సెల్‌ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని చెప్పారు. గత కొంత కాలంగా సిసిఎస్, ఐటిసెల్ పోలీసులు శ్రమించి మరో సుమారు 120ల సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సెల్‌ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్ సిఇఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఏప్రిల్ 19, 2023 నుంచి ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్ నందు బ్లాక్‌చేసి, సంబంధిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్‌ఎసిపిశ్రీనివాస్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బాబురావు, సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్ఐలు ఎ.మధుసూదన్ రావు, కే.నరేష్, బి.జీవన్, ఎం.చంద్రశేఖర్, ఎం.శివకేశవులు, ఎన్.శ్రీధర్, ఐటిసెల్‌కో ఆర్డినేటర్, హెడ్ కానిస్టేబుల్ రాము, సిసిఎస్ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని విమర్శించే హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదు

**బిఆర్ఎస్ నేతల పై ధ్వజమెత్తిన సంజీవరెడ్డి**
**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ బిజెపి ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ని విమర్శించే నైతిక హక్కు టిఆర్ఎస్ నేతలు కౌశిక్‌రెడ్డి, వినోదరావు, శ్రావణ్, హరీష్ రావులకు లేదని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, శ్రావణ బండి సంజయ్ పైన చేసిన అనుచిత వాక్యలను తీవ్రంగా ఖండించారు. బండి సంజయ్ ను విమర్శించే అంతటి స్థాయి మీది కాదని, కౌశిక్‌రెడ్డి ఒక చిటర్, ఎమ్మెల్యే ఎలక్షన్స్ సమయములో కుటుంబాన్ని ముందట పెట్టి ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో నేను గాని గెలవకపోతే నాకుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటామని బ్లాక్‌మేయిల్ చేసి ప్రజలను మోసం చేసి గెలిచిన చరిత్ర నీదని, ఒక కార్యకర్త స్థాయి నుంచి ఒకే పార్టీని నమ్ముకుని బిజెపి కేంద్ర మంత్రిగా అంచలంచలుగా కష్టపడి పైకి ఎదిగిన బండి సంజయ్ నీ విమర్శిస్తే నీ తాట తీస్తామన్నారు. ఇంకోసారి ఎక్కడైనా బిజెపి నాయకుల పైన విమర్శలు చేసినట్లయితే ఖబర్దార్ అని సంజీవరెడ్డి హెచ్చరించారు. కెసిఆర్ అడుగులకు మడమలు ఒత్తుతూ కెసిఆర్ కు ఊసరవెల్లిలా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, బిజెపి నాయకులు కడారి అశోక్‌రావు, కూకట్ల నాగరాజు, కందుల శ్రీనివాస్, సొదరి మహేందర్, మిట్టపల్లి ప్రవీణ్, అమరగాని ప్రదీప్ కుమార్, లంక శంకర్, కామని రాజేంద్ర ప్రసాద్, గొలపు సదయ్యగౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి - సమాజాన్ని కాపాడండి

**పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్**
**ఓదెల ,ప్రభాతవార్త:**



మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని, డగ్స్ సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది డ్రగ్స్‌కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలనిపొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తుపదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం పొత్కపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి హైస్కూల్ అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

**జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల తనిఖీ**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ బాలుర ఉన్నత పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం మున్సిపల్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మాట్లాడుతూ 27 లక్షలతో పాఠశాలలో 6 తరగతి గదుల మరమ్మత్తు, రిన్నోవేషన్ పనులు పూర్తి చేశామని, జడ్పి పాఠశాలలో ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న ఒక తరగతి గది, ప్రాథమిక పాఠశాల వద్ద తాత్కాలిక స్ట్రక్చర్ తొలగించి గ్రౌండ్ విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రౌండ్ నుంచి జెడ్పి పాఠశాలకు ఇంటర్ లాకింగ్ టైల్స్ తో పాత్ వే తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక పాఠశాలకు అవసరమైన పెయింటింగ్, విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఎంపిడిఓ దివ్య దర్శన్‌రావు, ఎంఈఓ రాజయ్య, డిప్యూటీ ఈఈ పంచాయతీరాజ్ దేవేందర్, ఏఈ సచిన్, హెడ్ మాస్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వంగా తమకు రావాల్సిన భూమిని ఇప్పించండి

**వేడుకున్న కొత్తపల్లికి చెందిన నలుగురు బాధితులు**
**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




వారసత్వంగా తమకు రావాల్సిన భూమిని ఇప్పించాలని పెద్దపల్లి మండలం కొత్తపల్లికి చెందిన నెత్తెట్ల ఓదెలు, సదయ్య, శ్రీనివాస్, రజిత పత్రికా ముఖంగా అధికారులను వేడుకున్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. వారసత్వంగా రావల్సిన తమ భూమిని ఎక్కువగా పట్టా చేయించుకున్న వారి నుండి తమ భూమిని తమకు ఇప్పించాలని కోరారు. గ్రామంలోని సర్వే నెంబరు 369/2/1లో తమకు ఉండాల్సిన భూమి కంటే తక్కువగా ఉందని వాపోయారు. ఆ భూమిని తమ బంధువులు అయిన నెత్తెట్ల సదయ్య, బాపు పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. తమ భూమిని తిరిగి తమకు పట్టా చేయమంటే నెత్తెట్ల సదయ్య, బాపు, రాజ్ కుమార్ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. తమ భూములకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు నిర్వహించినా తమకు న్యాయం జరగడం లేదని తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధికారులు తమ భూ సమస్య పరిష్కరించాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శుల సమావేశం

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ఐ హెచ్ హెచ్ ఎల్ గురించి, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్స్ పలు విషయాలపై చర్చించారు. త్వరగా పన్నులను వసూలు చేయాలని కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



# జావా సెంటర్ల వైపు....అనారోగ్యాల చూపు...

**రోజురోజుకు పెరుగుతున్న అనారోగ్య సమస్యలు**
**నివారణకు ఆరోగ్య సంరక్షణ చర్యలు**
**ఆహారపు అలవాట్లలో మార్పులు**

చొప్పదండి ప్రభాతవార్త,

మానవుని దైనందిన జీవితంలో ఎన్నో సమస్యలతో సతమవుతూ ఉంటాడు తినే ఆహారపు అలవాట్ల వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి నేడు తీసుకునే ఆహారం అంతా రసాయనిక ఎరువులతో పండించింది కావడంతో వాటిలో జవసత్వాలు ఉండడం లేదు ప్రతి మనిషి షుగర్ బిపి థైరాయిడ్ కంటిచూపు లోపించడము నీరసంగా ఉండడం లాంటి ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు వైద్యులను సంప్రదిస్తే ఆహారపు అలవాట్ల వల్ల ఈ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చెబుతున్నారు ఈ నేపథ్యంలో ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకొని మళ్లీ పూర్వకాలంలో తీసుకున్న ఆహార అలవాట్లను కొందరు అలవాటు చేసుకుంటున్నారు రాగి జావా జొన్న జావా తెల్లజొన్న ఘటక పచ్చ జొన్న ఘటక బూడిద గుమ్మడికాయ జ్యూస్ జొన్న అంబలి కాకరకాయ జ్యూస్ లాంటి ఆహారపు అలవాట్లవైపు పలువురు పయనిస్తున్నారు ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణంలో ఆర్ఆర్ జ్యూస్ సెంటర్ పేరుతో పూర్వపు ఆహార పదార్థాలను అందిస్తున్నారు కాకరకాయ రసం తాగడం వల్ల అస్తమ జలుబు దగ్గు గ్యాస్ సంబంధిత సమస్యలు దూరం




కావడంతో పాటు నోటి సమస్యలు కాలేయ సమస్యలు తొలగిపోతాయని గర్భధారణ అంటు వ్యాధులు చర్మ సమస్యలు మొటిమల నుంచి కూడా విముక్తి కలుగుతుంది బూడిద గుమ్మడి కాయ రసం తాగడం వలన జీర్ణక్రియ క్రమ బద్ధీకరిస్తుంది గుండె సమస్యలు బరువు తగ్గడంలో కీలకపాత్ర పోషించడంతో పాటు కిడ్నీ పనితీరు మెరుగు పడుతుంది మలబద్ధకాన్ని కూడా నివారిస్తుంది జ్ఞాపకశక్తి పెరుగుతుంది ఐబీపీని అదుపులో ఉంచుతుంది వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది ప్రేగులను శుభ్రపరుస్తుంది జ్యూస్లో తేనె కలుపుకొని తాగడం వలన నిద్రలేమి సమస్యలు కూడా తగ్గిపోతాయి ఉదయాన్నే రాగిజావ తాగడం వలన రాగి జావాలో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా ఉండేలా చేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది ఇందులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను క్రమ బద్ధీకరిస్తుంది రక్తంలో చక్కర స్థాయిని స్థిరంగా ఉంచి బరువును తగ్గించడానికి సహాయపడుతుంది గర్భిణీలు రక్తహీనతతో బాధపడేవారు జావా తాగడం వలన ఐరన్ లోపాన్ని తగ్గిస్తుంది దీనివల్ల కొన్ని రకాల చర్మ సమస్యలు కూడా తగ్గుతాయని తెలుస్తుంది ఈ నేపథ్యంలో చాలామంది అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అయిన వారు ఈ సెంటర్ లోకి వెళ్లి జావాలను గట్కాలను తింటున్నారు మరికొందరు ముందస్తు జాగ్రత్తగా వీటిని తీసుకుంటున్నారు ఉదయం సాయంత్రం వీటిని పలువురు సేవిస్తూ పూర్వపు మంచి ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకుంటున్నారు నేటి యువత ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల లో తినడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి వారు కూడా ఇలాంటి ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకుంటే అనారోగ్య సమస్యలు దూరం అయ్యే అవకాశాలు లేకపోలేదు బిపి షుగర్ తదితర సమస్యలను తగ్గించేందుకు ఈ ఆహారపు అలవాట్లు చాలా ఉపయోగపడతాయి ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం వద్ద ఆర్ఆర్ సెంటర్ తో జావా సెంటర్ను ప్రారంభించారు నిత్యం ఇక్కడ ఎంతో మంది వీటిని సేవిస్తున్నారు

## పెండింగ్ బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలి ....

**డి.టి.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త,** పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ హైదరాబాద్ లో నిర్వహించే ధర్నా కరపత్రం ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జి.పి.ఎఫ్. అమౌంట్, సరెండర్ లీవు బిల్లు, టిఎస్ జి.ఎల్.ఐ., ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో డి.టి.ఎఫ్. రాష్ట్ర కౌన్సిలర్ సముద్రాల



అంజయ్య, చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్, జిల్లా కౌన్సిలర్లు మోలుగురి శ్రీకాంత్ , ఎం.డి.షరీఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానేరు నది వద్ద ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించిన రూరల్ సీఐ శ్రీనివాస్

**బోయినిపల్లి ప్రభాతవార్త**



బోయినిపల్లి మండలం మానువాడ గ్రామం గత కొద్ది రోజులుగా మానేరు నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదులు రాగా బుధవారం రోజున వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ మండల ఎస్సై రాజకుమార్, పి ఎస్ ఐ అనిల్ తో కలిసి మానేరు ఆది నీ పరిశీలించి, అక్కడ ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎమ్మార్వో జారీ చేసిన వే బిల్లులను మరియు ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న ఇసుక యజమానులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపు అనేది రెవిన్యూ అధికారులు అనుమతించిన నిర్దేశిత సమయంలోనే చేపట్టాలని, అట్టి సమయం ముందు కానీ తర్వాత కానీ ఏ ఒక్క ట్రాక్టర్ కూడా మానేరులోకి ఇసుక గురించి వెళ్ళినట్లయితే, ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని యజమానులను హెచ్చరించడం జరిగింది. అలాగే వే బిల్లులను అందులో ఉన్న టైమింగ్స్ ని కూడా పరిశీలించడం జరిగింది. అలాగే యజమానులకు వారి ట్రాక్టర్ల యొక్క వే బిల్స్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఏదైనా అవకతవకలు ఉన్నట్లయితే అట్టి ట్రాక్టర్ సీజ్ చేసి డ్రైవర్ మరియు ఓనర్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. అక్రమ ఇసుక రవాణా ని ఎట్టి పరిస్థితుల్లోనే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సిఐ చెప్పడం జరిగింది.

## చొప్పదండి బస్టాండ్ లో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త,



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం చొప్పదండి బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ సిబ్బందికి, ప్రయాణికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి షుగర్, బీపీ పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... చొప్పదండి ఆర్టీసీ బస్టాండ్ లో సిబ్బందికి, ప్రయాణికులకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, మహేష్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ క్వారీలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎ ఎస్ పి శుభమ్ ప్రకాష్

*గంగాధర, ప్రభాత వార్త..*



గంగాధర మండలంలోని గట్టుభూత్కూర్, ఒద్యారాం, గర్షకుర్తి, చిన్న అచ్చంపల్లి గ్రామలలోనీ గ్రానైట్ క్వారీలపై కరీంనగర్ రూరల్ ఎ ఎస్ పి శుభమ్ ప్రకాష్, ఐ పి ఎస్ బుధవారం ఆకస్మిత తనికిలు చేపట్టారు. క్వారీలలో ఉపయోగించే పేలుడు పదార్థాలు వాటి చివరి తేదీ, నిల్వ , సరఫరా, లైసెన్స్ లకు సంబంధించిన అనుమతులకు పత్రాలు తనికి చేసారు. గ్రానైట్ ను పగులగొట్టడానికి అవలంబించే విధానాలు లాంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనికిలలో చొప్పదండి సి ఐ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పెయింటింగ్ పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మాధక ద్రవ్యాలకు వ్యతిరేఖంగా చొప్పదండి పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అవగాహనపై పెయింటింగ్ పోటిలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటింగ్ పోటిలో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు అందచేసారు . మాధక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కానిస్టేబుళ్లు సృజన్కుమార్,అనిల్,ఖలీఫా , పాఠశాల ఇంచార్జ్ శంబయ్య.సిబ్బంది పాల్గొన్నారు.

## లా సెట్ లో సామల లాసిని ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన సామల పద్మ లక్ష్మి & నరసయ్య దంపతుల కూతురు సామల లాసినితెలంగాణ లా సెట్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో చొప్పదండి కీర్తి కెరటాన్ని ఎగరవేసింది బుధవారం ప్రకటించిన రాష్ట్రస్థాయి ఫలితాలలో సామల లాసిని 879 ర్యాంకులు సాధించారు తల్లిదండ్రులు పద్మశాలి సామాజిక వర్గానికి చెందినవారు తండ్రి ఒక ప్రైవేటు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల పలువురు ప్రత్యేకంగా అభినందించారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

## -వేములవాడ పట్టణంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో 17వ వార్డు కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం ఏర్పాటు చేసిన ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను చలిమెడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు పోకుండా క్రీడల వైపు ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు వ్యాపారవేత్తలు స్పోర్ట్స్ గేమ్స్ ను నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులతో పరిచయం అనంతరం టోర్నమెంట్ నిర్వహిస్తున్న వెంకటేశంను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, శంకర్, చందు, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వమైసయ్యలకు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాన్ని గురికాగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. బుధవారం ఉదయం లక్ష్మీ నరసింహారావు ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి రాజవ్వ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హన్మండ్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, పసుల అంజి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గ్రామస్తులు స్థానికులు ఉన్నారు.

## మహిళా పోలీస్ సిబ్బందికి హెచ్ పివి క్యాన్సర్ వ్యాక్సినేషన్ పై అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళలలో వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా ఏవిధంగా గుర్తించడం మరయు ఈ యొక్క క్యాన్సర్ లు రావడానికి గల కారణాలు, ఈ యొక్క క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవలసిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ గురించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి సహకారంతో ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చుని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మహిళల్లో సాధారణంగా వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ల గురించి అవగాహన కల్పించారు. క్యాన్సర్ స్క్రీనింగ్, వ్యాధి గుర్తింపు పద్ధతులు, ఆరోగ్యకర జీవన శైలి గురించి ప్రెజెంటేషన్లు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్లు ఐ ఎం ఎ అధ్యక్షుడు డాక్టర్గూడూరి హేమంత్ ఐఎంఏ క్యారేజర్స్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, డాక్టర్లు డాక్టర్ సి పద్మిని కుమార్ డాక్టర్ గుడూరి శ్రీలత, పోలీస్ కార్యాలయ ఏవో శశికళ, ఎస్.ఐ గీత, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - చందుర్తి ఎస్సై రమేష్

చందుర్తి, జూన్ 25: ప్రభాతవార్త:



యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై జిల్లెల్ల రమేష్ అన్నారు, బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాల అవగాహన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెడు స్నేహాల వల్ల, పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే అనేక రుగ్మతల బారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ క్రయవిక్రయాలు అన్ని క్రిమినల్ నేరాలని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు సంబంధించి సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్రిగడ్డ అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం

చందుర్తి జూన్ 25 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ్డ అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ తెలిపారు, ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్యలక్ష్మి ఇతర పథకాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా స్థానిక వైశ్యభవన్ లో అన్నదాన కార్యక్రమం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



స్థానిక వైశ్య భవన్ లో ఈరోజు అమావాస్య సందర్భంగా నలు గురు ప్రముఖ వ్యాపారవేత్తలు ఏకమై ప్రతి అమావాస్యకు పేదలకు రుచికరమైన భోజనం అందించాలని ఒక సంకల్పానికి రావడం జరిగింది. కేవలం 200 రూపాయలు ప్రతినెల చెల్లిస్తే వారు ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వా ములు అవుతారని ప్రకటించారు. ఈ నేపథ్యంలో 325 మంది సభ్యులు ప్రతినెల అమౌంట్ అందించడానికి సిద్ధమయ్యారు. ఇంకా 200 మంది సభ్యులు ప్రతినెల ఈ విధంగా డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది. ఈ అమావాస్య అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రముఖ పౌరాణిక పండితులు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ల విశు శర్మ, జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరికాయ కొట్టి, ప్రారంభించారు. ఈ సందర్భంగా విశు శర్మ గారు మాట్లాడుతూ అమావాస్య రోజు జరిగే అన్నప్రసాదానికి ఒక ప్రత్యేకత ఉందని, అన్నారు. మీరు చేస్తున్న ఈ అన్న అన్నప్రసాద పుణ్యం, ఊరికె పోదని, ఎన్నో తరాలకు ఆ పుణ్యం మేలు కలిగిస్తుందని, అన్నారు. మధ్యాన్నం ఒంటిగంట వరకు దాదాపు 500 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతి నెల అమావాస్య రోజు ఇదే విధమైన భోజనం అందిస్తామని, నిర్వాహకులు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో చకినం ప్రసాద్, మురికి వెంకటరమణ, ఊటూరి అశోక్ బాబు, తాటికొండ శ్రీనివాసు వ్యాపారులు మాతలు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలి

### -వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్
### -హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో చిత్రలేఖనం పోటీల నిర్వహణ..

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా అవగాహన వారోత్స వాలలో భాగంగా వేములవాడ రూరల్ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థుల చే చిత్రలేఖనం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థి దశ నుండి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగి ఉంటే వాటి జోలికి వెళ్లకుండా వారితో పాటు వారి చుట్టుపక్కల వున్నవారికి కూడా అవగాహన కల్పిస్తారని తద్వారా ప్రతీ ఒక్కరికి అవగాహన ఏర్పడుతుందనీ అన్నారు. మాదగద్రవ్యాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై అంజయ్య తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఈవో రాధాబాయి ఆకస్మిక తనిఖీలు

వేములవాడ ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈవో రాధాబాయి బుధవారం పలు విభాగాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. శానిటేషన్, సెంట్రల్ గోదాం, భక్తులకు ఉచితంగా పంపిణీ చేసే లడ్డు పులిహోర విభాగాలను పరిశీలించారు. శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు క్యూలైన్లలో ఇబ్బందులు కలగకుండా దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని సూచనలు చేశారు. కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ ఎస్ పి ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి, జూన్ 25: ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ్డ 33కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సెస్. ఏ.ఈ మహేష్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ తో మొదలుకొని రుద్రంగి మెయిన్ లైన్ వరకు ఆనుకుని ఉన్న చెట్లను తొలగిస్తున్నందున అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని మర్రిగడ్డ, మల్యాల, తిమ్మాపూర్, మూడపల్లి, అనంతపల్లి, ఆశిరెడ్డి పల్లి, ఎన్గల్, రామన్నపేట, చందుర్తి, మల్యాల, చెరువుకుంటపల్లె, నర్సింగా పూర్ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాల్సి ందిగా తెలిపారు.

# నామినేటెడ్ పదవులలో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలి

♦ గొర్రెలతో గాంధీ భవన్‌కు వెళ్లడంలో దురుద్దేశం లేదు

**పెద్దపల్లి,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఇచ్చే నామినేటెడ్ పదవులలో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని,పశు సంవర్ధక శాఖ కే ఒక మోడల్ జిల్లాగా పేరొందిన పెద్దపల్లి జిల్లాను పరిగణలోకి తీసుకొని ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులను అందించాలని యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సరేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 23న హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్‌కు గొర్రెలతో వెళ్ళడంలో ఎలాంటి దురుద్దేశం లేదని అన్నారు.గత 20 నెలలుగా గొర్రెలు,



మేకలు, పశువులకు సంబంధించిన మందులను వాటి బాగోగులను పశుసంవర్ధక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ప్రభుత్వంలో యాదవుల పాత్ర లేకుండానే ప్రభుత్వము నడుస్తున్నదని ఆవేదనతో నిరసన మాత్రమే తెలిపినట్లు చెప్పారు. యాదవుల పాత్ర లేకుండా ప్రభుత్వాలు నడవలేదని, కానీ రెండుసార్లు మంత్రివర్గ విస్తరణ జరిగినా కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల లో ఒక్కటి కూడా అందించలేదని పార్టీ పదవుల్లో కూడా యాదవుల ప్రాతినిధ్యం లేకుండా ఉన్నదని అవమానంగా,అగౌరవంగా భావించి మా ఆవేదనను ప్రభుత్వానికి, కన్నతల్లి అయిన కాంగ్రెస్ పార్టీకి తెలియజేయాలనే ఉద్దేశంతో గొర్రెలను గాంధీభవన్ కు తోలుకొని వెళ్లినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి సమైక్య చైర్మన్ పదవిని పెద్దపల్లి జిల్లాకు కల్పించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబుపై ఉన్నదని అభిప్రాయపడ్డారు. నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ బాధ్యత తీసుకోవాలని అఖిల భారతయాదవ మహాసభ తరఫున విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీలు అయిన బిఆర్ఎస్,బిజెపి యాదవులకు పార్టీ పదవులలో, నామినేటెడ్ పదవులలో దామాషా ప్రకారం పదవులను ఇవ్వని పక్షంలో బిజెపి, బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయాలను పెద్ద ఎత్తున గొర్రెలు, మేకలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జికెఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్,జిల్లా ప్రధానకార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్,పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్, దొంగతుర్తి మాజీ ఎంపీటీసీ దాడి సదయ్య యాదవ్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ వాడకాన్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించాలి

♦ డ్రగ్స్ కు సంబంధించి సమాచారం తెలిస్తే వెంటనే 14446 కు అందించాలి

♦ యాంటి డ్రగ్ క్యాంపెయిన్ ప్రారంభించిన

♦ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

యువత డ్రగ్స్ మత్తు పదార్థాల వాడకాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఏర్పాటు క్యాంపెయిన్‌లో చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఐ యామ్ ఆంటి డ్రగ్ సోల్జియర్ ఫోటో పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.సరదా కోసం ప్రారంభమయ్యే డ్రగ్స్ లాంటి అలవాట్లు మన జీవితాలను నాశనం చేస్తాయని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. డ్రగ్స్ కు బానిసైన వారి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు.డ్రగ్స్ కు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు వెంటనే అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు సరైన మార్గంలో నడిచేలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. పిల్లలు చెడు అలవాట్లు చేసుకోకుండా చూడాలని,




ఎప్పుడైనా విచిత్రంగా ప్రవర్తిస్తే వెంటనే దానికి గలకారణాలు తెలుసు కోవాలని, ఏదైనా అలవాట్లు ఉంటే మాన్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, వైద్య శాఖ లో ఉన్న నిపుణుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాలరావు సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## బాలసదనం సూపరింటెండెంట్ నియామకాల్లో అవకతవకలు అన్న వార్తలు అవాస్తవం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

బాలసదనం సూపరింటెండెంట్ నియామకాల్లో అవకతవకలు అనే ప్రచారంలో ఉన్న వార్తలు అవాస్తవమని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అనాథ బాలికల ఆశ్రమం కల్పించడానికి 2021 సంవత్సరంలో ప్రభుత్వం బాలసదనం మంజూరు చేసిందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల సదనం ప్రారంభించి, జిల్లాలోని అనాథ బాలలు,పాక్షిక అనాథ బాలల వివరాలను సేకరించి వారిలో అవసరం ఉన్న 48 మంది బాలలను బాల సదనంలో చేర్పించామని అన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సూపరింటెండెంట్‌తో సహా అన్ని ఉద్యోగాలు అవుట్సోర్సింగ్ లో మాత్రమే మంజూరు అయ్యాయని, 48 మంది పిల్లల ఆలన పాలన చూసుకోవడానికి 24 గంటల ఉద్యోగుల పర్యవేక్షణ అవసరం ఉందని, ఇందు కోసం ప్రస్తుతం జిల్లా బాలల సంరక్షణ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను రీ ఎంగేజ్ చేసుకున్నామని, ఎలాంటి కొత్త నియామకాలు జరగలేదని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కేంద్రం అవలంబిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలపై జూలై 9న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో సింగరేణి జేఏసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగసంస్థలను రక్షించాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, సింగరేణిలో కొత్తగనులు కేటాయించాలని డిమాండ్ చేశారు.దేశ్యవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ధర్మపురి, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, కే.విశ్వనాథ్ తదితరులున్నారు.

## పౌర హక్కుల సంఘం నిరసన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఎమర్జెన్సీ నిర్బంధానికి వ్యతిరేకంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డుపెల్లి రవి మాట్లాడుతూ ఇందిరా ప్రభుత్వం 1975 జూన్ 25 రోజు అర్ధరాత్రి ఎమర్జెన్సీ ప్రకటించి 21 నెలల కాలం ఎమర్జెన్సీని కొనసాగించడంతో భారతదేశంలోని ప్రజలకు, పౌర ప్రజాస్వామిక హక్కుల ను హరించి భారతదేశ వేలాదిమంది ప్రజలను బందీలుగా చేసి హక్కులను కాలరాసి అనేక చిత్రహింసలకు గురిచేసిందన్నారు.నాటి నుండి నేటి వరకు క్రూరమైన చట్టాలను తీసుకువచ్చి ఎమర్జెన్సీ తర్వాత 1985 టాడా చట్టాన్ని, 2002లో పోటా చట్టాన్ని 2004 నుండి ఊపా చట్టాన్ని తీసుకువచ్చి 2024 వరకు క్రూరమైన చట్టాన్ని అమలుపర్చి ప్రజలు, కళాకారులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మేధావులను ఉపా చట్టంతో నిర్బంధించారని అన్నారు. ఆపరేషన్ గ్రీన్ హంట్, సమాధాన్, ఆపరేషన్ పహార్‌ని కొనసాగించి 2025 జనవరి 1 నుండి ఆపరేషన్ కగార్ పేరుతో 560 మంది ఆదివాసీ ప్రజలను, విప్లవకారులను ఎన్‌కౌంటర్ల పేర హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు నారా వినోద్, సహాయ కార్యదర్శి రెడ్డి రాజుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కుల పంపిణీ

**మంథని ప్రభాతవార్త:**



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు అకాడమీ ముద్రించిన పాఠ్య పుస్తకాలతో పాటు శ్రీ సీతా రామ సేవ సదన్ అందించిన నోటు బుక్కులను విద్యార్థులకు బుధవారం ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే వారికి వేల రూపాయలు విలువైన అకాడమీ పుస్తకాలని అందించామన్నారు. ప్రైవేటు సంస్థలకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొంది పతాము అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వారం రోజుల్లో సమాచారం ఇవ్వండి

**జిల్లా సివిల్ సప్లై అధికారుల్ని ఆదేశించిన సమాచారం కమిషన్**

**మంథని,ప్రభాతవార్త:**




పెద్దపల్లి జిల్లాలో సి.ఎం.ఆర్ ధాన్యంబివ్యవహారం లో వారం రోజుల్లో పూర్తి సమాచారం అందించాలని జిల్లా సివిల్ సప్లై అధికారులను రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశించారు.హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ 2021 నుండి ప్రభుత్వానికి మిల్లర్లు బాకీ ఉన్న సీఎం ఆర్ దాన్యం గురించి సమాచార చట్టం కింద వివరాలు కోరగా అసంపూర్తిగా సమాచారం ఇవ్వడంతో సమాచార కమిషన్కు ఫిర్యాదు చేశారు. మూడు సంవత్సరాల తర్వాత బుధవారం విచారణ అనంతరం సమాచార కమిషన్ వారం రోజుల్లో ఫిర్యా దు దారునికి పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించి నట్లు సతీష్ తెలిపారు.

## అయ్యప్ప గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విలువగల ఇటుక

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఉన్న పాండవుల గుట్ట సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి తనవంతుగా ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విలువ చేసే ఒక లారీ ఇటుక లోడును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ నిర్మాణ పనులను సందర్శించారు.ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విలువచేసే ఇటుక లారీ లోడ్ ను అందజేసిన వంగల తిరుపతిరెడ్డి కి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడెపు రాజు, ఒరుగంటి కొమురయ్య, పెద్దిరెడ్డి వీరారెడ్డి, ఒడ్నాల శ్రీనివాస్, ఉప్పుల కుమార్, తాత రవి, స్వామి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు శవరాజకీయాలు మానుకోవాలి

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ మాజి సర్పంచులు శవరాజకీయాలు మాని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి సూచించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా సోమవారం ఆత్మహత్య చేసుకున్న బీబీరాజపల్లి మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య కు నివాళులు అర్పించారు.అనంతరం నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ 2023 లో ఎలక్షన్ల కోసం గ్రామ గ్రామాన సంఘ భవనాలకు ఫేక్ ప్రొసీడింగులు ఇచ్చారని వాటిని నమ్మి పనులు చేసినవారు అప్పుల పాలయ్యారని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాం లో చేసిన పనులకు అప్పటి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. కావాలని కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ అధికారం లో 25 మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని అప్పటి సర్పంచులు ఎంచేశారని అధికారం లో ఉండి ఎందుకు బిల్లులు



చెల్లించలేదన్నారు.అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ ,రేవెళ్ళ సత్యనారాయణ, సరసాని తిరుపతి రెడ్డి, పురంశెట్టి వెంకటేశం ,మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి, నాయకులు రాపల్లి గంగన్న, కొండ వెంకటేష్, కాశ గంగాధర్,నారాయణ చెవులమద్ది గంగాధర్, తడగొండ విజయ్, శివరాజం పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్, నల్ల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసిన చెన్న కుమార స్వామి

ఎండపల్లి ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగని హైదరాబాదులోని వారి స్వ గృహంలో ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు చెన్న కుమా రస్వామి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అలుపెరగని పోరా టం చేసి, సామాజిక న్యా యానికి కృషి చేసిన బహుజన నాయకుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం హర్షనీయమని అన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### -ఎస్సై చిర్ర సతీష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై గొల్లపల్లి మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు చిల్వా కోడూర్,మల్లన్నపేట విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిర్ర సతీష్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. విద్యార్థులు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరో హించాలన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా విక్రయించినట్లు తాగుతున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గూర్చి డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి, జెడ్పిహెచ్ఎస్ చిల్వాకోడూర్ హెడ్మాస్టర్ లక్ష్మీ బాయి,మల్లన్న పేట హెడ్మాస్టర్ జమున దేవి,హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుల్లు వేణు,ప్రవీణ్ ,తిరుపతి,పాఠశాల సిబ్బంది ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం బీబీరాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దాసరి శంకరయ్య రెండు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, మల్లన్న పేట గ్రామానికి చెందిన చుక్కల శాంతమ్మ, లక్కాకుల లక్ష్మి మ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.శంకరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. మల్లన్నపేట గ్రామానికి చెందిన బొల్లె మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకుని వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జెలెందర్,మాజీ సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి,నాయకులు సిద్దంకి మల్లారెడ్డి,పెంచాల తిరుపతి,గోలి గంగరెడ్డి,కడమండ వెంకటి,బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఆవారి చందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు

## సిపిఐ మండల కార్యదర్శిగా శనిగారపు ప్రవీణ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



సిపిఐ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం పెగడపల్లి లో ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన శనిగారపు ప్రవీణ్, సహాయ కార్యదర్శి గా రాచర్ల సురేష్, గుడ్ల శ్రీనివాస్, కోశాధికారిగా దీకొండ రవి కుమార్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరుగురాల భూమేశ్వర్,నాయకులు బొమ్మనశంకర్, సిగిరి రాజ్ కుమార్, బొమ్మన బాబు, ఆత్మకూరి రాజేశం, సి పెల్లి బాపు, బత్తుల రామకృష్ణ, కోలపురి హనుమంతు,మల్యాల అంజయ్య, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో నేడు హుండీ లెక్కింపు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు.దేవస్థానం ఆవరణలో ఉదయం 10 గం.కు హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఇందుకోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు, భక్తులు సహకరించాలని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మనగర్ ప్రభుత్వ పాఠశాలలో మెటుపల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం 35 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను,ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్, చిలివేరి విజయ్ గౌడ్, మనోజ్, భరత్,సన్నీ,రవి తేజ,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసినందుకా కాంగ్రెస్ సంబరాలు

### -బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఆవారి చందు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను మోసం చేసినందుకా కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకునేదని బిఆర్ఎస్ వి మండల అధ్యక్షుడు ఆవారి చందు ప్రశ్నించారు.చందు మాట్లాడుతూ పచ్చి రొట్ట విత్తనాలు మూడు రెట్లు పెంచినందుకు రైతు సంబరాల లేక మూడు విడతలు రైతుబంధు (భరోసా) ఇవ్వకుండా ఎన్నికల కోసం రైతు భరోసా ఇచ్చినందుకు రైతు సంబరాలు చేసుకుంటున్నారా అని ఎద్దేవా చేశారు.ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా రైతు భరోసా పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఏడాదికి మూడు విడుదల రైతుబంధు ఇవ్వాలని ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.రైతులకు, కౌలురైతులకు, రైతు కూలీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా 15వేలు,రైతు కూలీల సాయం12వేల సాయం అందించిన తర్వాత రైతు సంబరాలు చేసుకోవాలని హితవు పలికారు. రైతు భరోసా కేవలం ఎన్నికల భరోసా మాత్రమేనని రైతులు అర్థం చేసుకున్నారని రాబోవు స్థానిక ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారన్నారు.

## యువత మత్తుకు బానిస కాకూడదు

### -పోలీసుల ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్ అవగాహన సదస్సు

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆంటీ డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంటీ డ్రగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడకుండా వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ తెలంగాణ గా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. విద్యార్థులు మత్తుకు బానిస కాకూడదని, మంచి చదువులు చదివి ఉన్నత స్థితిలో ఉండి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది వినయ్, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# సమన్వయంతో నగర అభివృద్ధి

◆ పారిశుధ్యానికి మొదటి ప్రాధాన్యత
◆అధికారుల్లో జవాబుదారీతనం ఉండాలి
◆కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నగర సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నాళాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి వరద నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసే వారిపై నిఘా ఉంచి జరిమానా విధించాలని సూచించారు. అవసరమైన చోట పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూడళ్ళలో అభివృద్ధి పనులు, డివైడర్ల నిర్మాణం, మొక్కల పెంపకం, వాటి నిర్వహణ వాటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నగరంలోని పార్కులు, వాకింగ్ ట్రాక్స్ సమగ్ర నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లపై ఆక్రమణలు లేకుండా చూడాలని తెలిపారు. కాంట్రాక్టర్లకు షెడ్యూల్ ప్రకారం పారదర్శకంగా చెల్లింపులు జరగాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి హెల్ప్ లైన్ నంబర్లకు వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని, అధికారులు జవాబుదారితనంతో విధులు నిర్వహించాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ కాల పరిమితి ముగిసిన పలు నిర్వహణ పనులకు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రేడ్ లైసెన్సులు పొందని వారు సుమారు 9500 మంది ఉన్నట్లుగా సమాచారం ఉందని, వీరంతా ట్రేడ్ లైసెన్స్ పొందే విధంగా చూడాలని అన్నారు. నగరంలో ఎక్కడా అనధికార హోర్డింగ్ ఉండకూడదని అన్నారు. భవనాల నిర్మాణ సమయంలో మెటీరియల్ రోడ్ల పైన వేయకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేకుండా రోడ్లను కటింగ్ చేస్తే జరిమానా విధించాలని అన్నారు. నివాసయోగ్యమైన భవనాలకు అనుమతి పొంది వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగిస్తే వాటిని కమర్షియల్ గా మార్చాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వేణు మాధవ్, ఖాదర్ మొహినుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యాదగిరి, సంజీవ్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

◗జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వన మహోత్సవం, శానిటేషన్, సీజనల్ వ్యాధులు,ఇందిరమ్మ ఇండ్లు, అదనపు కలెక్టర్ బిఎస్ లత, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 48లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష ్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు.ప్రతి శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక జూన్ 30 వరకుపూర్తి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు. అదేవిధంగా విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు నాటడానికి వీలులేదని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ ఇచ్చిన కొలతల ప్రకారం ఉండేటట్లు ముగ్గులు పోయించాలి పనులు వేగవంతం చేయించాలి రాష్ట్రంలోనే మన జిల్లా ముందుండేలా చూడాలని ఆగస్టు 15 వరకు పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి. శానిటేషన్ ప్రతి మండలంలో గ్రామాలలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ గ్రామాలలో వార్డ్ వార్డులకు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా డాక్టర్ లో తడి చెత్త పొడి చెత్త ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు పంపించాలి.ఉండేలా నీటి నిల్వలు చోట ఆయిల్ బాల్ బ్లీచింగ్ పౌడర్.చూడాలని




అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అలాగే గ్రామాలలో ఆశ వర్కర్లకు ఇంటింటి ఫీవర్ సర్వే లు చేయాలని వ్యాధులకు సంబంధిత మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.మున్సిపల్ అధికారులకు వన మహోత్సవం ఇందిర ఇండ్లు శానిటేషన్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించాడు ఆట నిలిచి ఉన్న వార్డులలో ఆయిల్ బాల్స్ శానిటేషన్ తప్పకుండా ఏర్పాట్లు చూడాలని అధికారులకు ఆదేశించారుఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం అందిస్తూ.. పాఠాలు బోధించాలి

◗కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◗అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఆకస్మిక తనిఖీ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తరగతులను పరిశీలించారు. స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో పరిశీలించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.



## అభివృద్ధి పనులకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలి

◗రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు, పేదలకు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేందుకు అనువైన భూములను గుర్తించి లెవెలింగ్ చేసి అందించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఆదేశించారు.బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామగుండంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రామగుండం నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. రామగుండంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడిరగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో పేదలకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్ల స్థలాల పట్టాలను రెడీ చేయాలని అన్నారు. టియూఎఫ్ఐడిసి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉర్దూ పాఠశాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నగర పాలక సంస్థ ఈఈ రామన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలి

-వంట సరుకులు నాణ్యత పాటించాలి
-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో గల పరిసరాలను పరిశీలించి చుట్టూ గల పిచ్చి మొక్కలను తొలగించాలని పరిశుభ్రత పాటించాలని పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన వంటలను గ్యాస్ పొయ్యి ఉపయోగించి చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యత పరిశీలించి ఉపయోగించాలని పాఠశాల ప్రిన్సిపల్ కు సూచించారు. కిచెన్ గార్డెన్ సరిగా లేదని వెంటనే నూతనంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పాఠశాలలోని తొమ్మిదవ తరగతి హింది సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయుల విధానం, విద్యార్థులకు బోధించే విధానం విద్యార్థులతో కలిసి కూర్చొని పరిశీలించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డీఈఓ రామ్, ఎంపీడీవో స్వరూప, ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఆర్ ఐ కరుణాకర్, పంచాయతీ సెక్రెటరీ వంశీ వర్ధన్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## స్కూల్ విద్యార్థులకు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్

-మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా

జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా లో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ పరిధీలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగినది. విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించడం ద్వారా మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన పెరుగుతుంది . ఈ యొక్క స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ విద్యార్థులు మాదక ద్రవ్యాల వినాశక ప్రభావాలపై ప్రబలంగా తమ ఆలోచనలు పోస్టర్ల రూపంలో, నినాదాల ద్వారా వ్యక్తం చేశారు. అవగాహన కలిగించే శైలి, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ ఈ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన ఉత్తమ స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ లను ఆయా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు ఎంపిక చేసి జిల్లా కార్యాలయానికి పంపించడం జరుగుతుంది ఎంపికైన ఉత్తమ పోస్టర్లు జిల్లాలో నిర్వహించబోయే ముఖ్య కార్యక్రమంలో ప్రదర్శించబడతాయి అంతే కాకుండా జిల్లా ఎస్పి చేతుల మీ దుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుంది.

## రోడ్డు మరమ్మత్తులు చేయించాలని వినతిపత్రం

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని కొల్వాయి గ్రామంలో కోల్వాయి గ్రామం నుండి చిన్న కొలువై , ఆరేపల్లి వరకు వెళ్లే రోడ్డు పూర్తిగా శిథిలం అయిపోయి రోడ్డుపైన గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందికర పరిస్థితిలో ఏర్పడుతున్నాయని, వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచిపోయి నడవడానికి కూడా చాలా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతున్నాయ ని కొల్వాయి గ్రామ యువకులు అగస్టీన్, గంగాధర్, చీక్రం అంజి లు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసి తెలియజేశారు. చాలా రోజుల నుండి రోడ్డు మరమ్మత్తులు లేకపోవడం వలన ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతున్నాయని రోడ్డు మరమ్మత్తులు చేపించడానికి అధికారులకు ఆదేశించవలసిందిగా కోరారు. సంవత్సరాలు గడుస్తున్న రోడ్డు మరమ్మత్తులు ఎవరు చేయట్లేదని రోడ్డు మరమ్మత్తులకు అధికారులతో మాట్లాడి తగిన పరిష్కారం చూపించి కోల్వాయి గ్రామ ప్రజల సమస్యను తీర్చగలరని కోరారు. రోడ్డు మరమ్మత్తులపై వినతి పత్రం కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారని గ్రామ సమస్యకు తగిన పరిష్కారం త్వరలో చూపిస్తాను అని తెలిపారని యువకులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

కర పత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ పేద విద్యార్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్ వారి ఆధ్వర్యంలో బుధవారం సివిల్ సర్వీస్ లో ఉచిత శిక్షణ కు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ విడుదల చేయడం జరిగిందిఅనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజారా హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 202526 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మరియు మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే జులై 7 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా కోరడమైనది.

## మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , మాజీ మంత్రులు సుద్దాల దేవయ్య నేరెళ్ల ఆంజనేయులు మంత్రివర్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు పుష్పగుచ్ఛం అందించి, వారి పదవిలోని నూతన బాధ్యతలు విజయవంతంగా నెరవేర్చాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని సాంకేతికంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ నాయకత్వం కీలకంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై మంత్రిగారితో భవిష్యత్తులో కూడా చర్చలు జరుపుతాము. సామాజిక న్యాయం, సమాన అవకాశాల దిశగా ఆయన నాయకత్వంలో నూతన మార్గదర్శకాలు ఏర్పడతాయని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగింది. మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కూడా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యేలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ శాసనసభ్యులు మాజీ శాసన మండలి సభ్యుల సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు హర్కర వేణుగోపాల్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , మాజీ మంత్రులు శ్రీ సుద్దాల దేవయ్య, నేరెళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మరియు శాసన మండలి సభ్యులకు ఆరోగ్య భీమా పథకం పరిధిలో ఓపీ (ఔట్ పేషెంట్) చికిత్సను చేర్చాలని, వృద్ధాప్యంలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధుల ఆరోగ్య సంరక్షణ కోసం మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సవివరమైన అంశాలతో కూడిన వినతిపత్రాన్ని హర్కర వేణుగోపాల్ గారికి సమర్పించారు. ఈ వినతిపత్రంలో పలు కీలక అంశాలు పొందుపరచబడ్డాయి. ముఖ్యంగా, వైద్య సేవల విస్తరణతో పాటు, పింఛన్ చెల్లింపుల సరళీకరణ, కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రాధాన్యతగా సూచనలు ఇవ్వబడ్డాయి. వినతిపత్రం అందుకున్న అనంతరం ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ సానుకూలంగా స్పందించారు. మాజీ ప్రజాప్రతినిధుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తాను పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాక, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ త్వరితగతిన ఏర్పాటు చేయించి, వ్యక్తిగతంగా ఈ అంశాలపై చర్చించే అవకాశం కల్పిస్తానని మాట ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం రాజేశం గౌడ్ మాట్లాడుతూ "ప్రజాసేవలో జీవితాంతం కృషి చేసిన మాజీ శాసన సభ్యులకు వృద్ధాప్యంలోనూ గౌరవప్రదమైన జీవితం గడిపే విధంగా ప్రభుత్వం నుండి తగినదైన సహకారం లభించాలి. ఈ దిశగా మేము చేస్తున్న ప్రయత్నాలకు సానుకూల స్పందన రావడం ఆనందదాయకం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో, మున్ముందు ప్రభుత్వంతో మరిన్ని సదుపాయాల కోసం చర్చలు జరపాలని మాజీ మంత్రులు అభిప్రాయపడ్డారు.

## మెడికల్ కళాశాలను సందర్శించిన ఎన్ఎంసి బృందం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల మెడికల్ కళాశాలను పరిశీలించిన నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ ఎం సి)సభ్యులు మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివరాం ప్రసాద్. ఈ సందర్భంగా వారిని మధ్యాహ్నం మెడికల్ కాలేజీ వసతి గృహంలో కలిసి కళాశాల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వార్తలు వస్తున్నాయని బోధన బోధనేతర సిబ్బందిని నియమించాలని మరియు గతంలో వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సిబ్బంది నియామకం విషయంలో కోరడం జరిగిందని,ఇటీవల వైద్యశాఖ మంత్రి డా. రాజనర్సింహ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని,ఆ సమయంలో కూడా వైద్య కళాశాలకు సంబంధించి సమస్యలను వివరించడం జరిగిందని అన్నారు. మెడికల్ కళాశాలలో వసతులు మెరుగుపరచాలని ఎన్ఎంసివారు సూచించారని బుధవారం మెడికల్ కళాశాల ను వారు సందర్శించి తగు సూచనలు చేశారని,సీనియర్ వైద్యునిగా తన అభిప్రాయాన్ని కూడా తీసుకున్నారని అన్నారు. అంతకుముందు కలెక్టర్ సత్య ప్రసాద్ సీనియర్ ప్రిన్సిపాల్ సుల్తాన్, సైఫ్ ఎన్ఎంసి డిఎంఇగార్లతో సమీక్ష సమావేశం జరిగింది అని అన్నారు. మెడికల్ కళాశాల కు రికగ్నిజేషన్ విషయంలో తన వంతుగా కృషి చేస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.!!!తెలంగాణ రాష్ట్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివరాం ప్రసాద్ గారు జగిత్యాలకు రాగా వారిని మెడికల్ కాలేజీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.

## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేసిన సిఐ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




బుధవారం ఆకుల సదానందం అనే వ్యక్తి జమ్మికుంట పట్టణంలో పోగొట్టుకున్న తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్, కోడిపాక సురేష్ అనే వ్యక్తి జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో తన రెడ్మీ 9 ప్రో మొబైల్ ఫోన్ లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ ను సంప్రదించి ఫిర్యాదు చేయగా జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ వారి మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నంబర్ ద్వారా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ఫోన్ లని పట్టుకొని బాధితులకి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా తన మొబైల్ ఫోన్ లని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేయించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ సుధగాని రామకృష్ణ గౌడ్ సూచించారు. సిఐ రామకృష్ణ గౌడ్ వెంటనే స్పందించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పట్టుకొని బాధితులకు అందజేయడంతో సిఐ రామకృష్ణ గౌడ్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించిన శ్రీ హనుమాన్ ఆలయ భూ పరిరక్షణ సమితి సభ్యులు

**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గడ్డ 409/ఏ/అ మరియు 409/ఏ/ఆ సర్వే నెంబర్లలో గల ఒక ఎకరం ఒక గుంట భూమి లో చేపడుతున్న తాత్కాలిక బస్సు షెడ్డు ఏర్పాటు నిలిపివేయాలని తెలుపుతూ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కు శ్రీ హనుమాన్ ఆలయ భూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మెమొరండంను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆలయ భూమి అన్యాక్రాంతమై తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న బస్సు షెడ్డు ను వెంటనే ఆపివేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డుకు దగ్గరలో ప్రజలకు సౌకర్యంగా ఆలయ దేవర ఇనాం భూమి ఉన్నందున, ప్రజల సౌకర్యార్థం మాత్రమే తాత్కాలింగా బస్సు షెడ్ ఏర్పాటు జరుగుతుందని, పాత స్థలం లో ములుగు శివాలయం రోడ్ మూల లో బస్టాండ్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత పూర్తి వ్యవస్థ ను మళ్లీ యదా స్థితి కి షిఫ్ట్ చేయడం జరుగుతుందని ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, మళ్లీ మీ గుడిమాన్యం భూమి 1 ఎకరం 1 గుంట మీ దేవాలయానికి తిరిగి అప్పజెప్పడం జరుగుతుందని శ్రీ హనుమాన్ ఆలయ భూ పరిరక్షణ సమితి సభ్యులకు, ఆలయ కమిటీ సభ్యులకు, ములుగు ప్రజలకు పూర్తి హామీ ఇవ్వడం జరిగింది. ఈ మెమోరండం సమర్పించినటువంటి వారిలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, శ్రీ హనుమాన్ ఆలయ భూ పరిరక్షణ సమితి బాధ్యులు సిరికొండ బలరాం, చింత నిప్పుల బిక్షపతి, తోట తిరుపతి, అజ్మీర రాజు నాయక్, మేడుదుల మమన్, అడ్వకేట్ శ్యామ్ సుందర్, కత్తి హరీష్, గండ్రకోట కుమార్ డాక్టర్ సుతారి సతీష్, గంధం విజేందర్, ఎల్కతుర్తి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళ, నాలుగు పశువులు మృతి

**వాజేడు ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన బండి రాజమ్మ (58) తన చేనుకు దగ్గరలో ఉన్న చింత చెట్టుని కూలీల సహాయంతో నరికిస్తుండగా చెట్టుకొమ్మలు అటుగా వెళుతున్న విద్యుత్ లైన్ పై పడడంతో వైర్లు తెగి అక్కడ కూర్చొని ఉన్న రాజమ్మ పై పడడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మహిళ తోపాటు అక్కడ మేత మేస్తున్న నాలుగు పశువులు మృతి చెందాయి. పాయం పాపారావుకు చెందిన ఒకటి, వాసం శ్రీనివాస్ కు చెందిన ఒకటి, పీర్ల రామస్వామికి చెందిన ఒక పశువులు మృతి చెందినట్లు గుర్తించారు. తన పత్తి చేను వద్ద అడ్డుగా ఉన్నటువంటి చింత చెట్టును తొలగిద్దామని అనుకున్న రాజమ్మ విద్యుత్ షాక్ గురై చనిపోవడం ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజమ్మ భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## నేరాల నియంత్రణకే, సీసీ కెమెరాల ఏర్పాటు

**పసర ఎస్ఐ అచ్చు కమలాకర్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడానికి, సీసీ కెమెరాలను మండలంలో అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు గ్రామస్తుల సహకారంతో, ఏర్పాటు చేయడం జరుగుతుందని పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు. బుధవారం దుంపెల్లిగూడెం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పసర సబ్ ఇన్స్పెక్టర్ అచ్చు కమలాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమలాకర్ మాట్లాడుతూ, ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో ఉండాలంటే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉండాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రతి గ్రామం ఉండాలనే ధ్యేయంతో మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం అని, అందులో భాగంగా దుంపెల్లిగూడెం గ్రామంలో గ్రామస్తులను అడిగిన వెంటనే సహకరించిన సామ శ్రీనివాస్ రెడ్డి, భూక్య రాజు, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి బొల్లు యాకాంబ్రం, కొత్త రాజేందర్ రెడ్డి, పోరిక రాజు, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, బద్దం పద్మారెడ్డి, కందాల పద్మ, బానోత్ రాజేశ్వరి, తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు ఎస్.ఐ. తెలిపారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ ఉంచిన రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన సన్న రకం బియ్యమును ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 782 క్వింటాళ్ల బియ్యాన్ని నిల్వ ఉంచి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న శ్రీ హనుమాన్ సాయి ట్రేడర్స్ యజమాని కొండా లక్ష్మణ్ పై 30 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ సన్నబియ్యాన్ని వివిధ గ్రామాల నుండి తక్కువ ధరకు కొని అట్టి మిల్లుకు తరలిస్తున్న మంచాల అంజయ్య పై అశోక్ లేలాండ్ వాహనం పై జగిత్యాల సివిల్ సప్లయర్స్ నాయిబ్ తాసిల్దార్ కూకట్ల ఉమాపతి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు



**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**

ప్రపంచ మత్తు పదార్థాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు బుధవారం చిత్ర లేఖనం పోటీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. స్థానిక ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ మత్తు పదార్థాల ద్వారా జరుగు అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ కుటుంబ మరియు బందు మిత్రులకు మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గూర్చి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి పై జరిగిన దాడిని ఖండించిన ఆదివాసీ సంఘాలు...

**పాత్రికేయులకు, ప్రజా సంఘాలకు రాష్ట్రం లో రక్షణ లేదు..దోషులను కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు..**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం), ప్రభాతవార్త**

ఆరవ గ్యారంటీ గా ప్రజా స్వామ్యాన్ని రాష్ట్రం లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ పౌరుల పైన, పత్రికా విలేకరుల పైన, ప్రజా సంఘాల పైన దాడులు జరుగుతూ ఉంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన మంగళవారం జరిగిన దాడిని ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు అయిన చింత సోమరాజు, కుంజ మహేష్, తాటి నాగరాజు బుధవారం తీవ్రంగా ఖండించారు. వెంకటాపురం మండల కేంద్రం లోని ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖా విశ్రాంతి అతిధి గృహం యందు ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి చింత సోమరాజు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన జరిగిన దాడి అమానుషం మైనదని అన్నారు. ప్రజల సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు ప్రతీకారంగా అధికార పార్టీ మసుగు లో దాడులు చేసిన రాజకీయ గుండాలను కఠినంగా శిక్షి ంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లన్ని అనర్హులు అయిన కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించారని రాస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల లో అనేక అవకతవకలు జరిగాయని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఇటీవలే కాలంలో పాత్రికేయుల పైన దాడులు పెరుగుతున్నప్పటికి ప్రభుత్వం ఎటువంటి నివారణ చర్యలు చేపట్ట లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడ్డ దుండగులను అరెస్ట్ చేసి ప్రభుత్వం తమ శుద్ధిని నిరూపించు కోవాలని అన్నారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేయక పోతే దశలు వారీగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి , ప్రభుత్వ తప్పులను ప్రజలకు తెలియజేసే పాత్రికేయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమం లో మడకం నరేష్, ఉయిక గోపి, బొగ్గుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి కృషితో దశాబ్దాల కల సాకారం

**-జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణానికి రూ.17.50 కోట్లు మంజూరుకు జీవన్ రెడ్డి కృషి..**

**-సంప్రదాయ ఆదివాసీ డప్పు చప్పుళ్ళతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి జగన్నాథపూర్ ప్రజల కృతజ్ఞత..**

**-గిరిజనులను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి..**





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ఎన్నో దశాబ్దాల కల జగన్నాథపూర్ బోర్నపల్లి గ్రామాల మధ్యన నూతన వంతెన నిర్మాణం కళ నెరవేరడంతో రెండు గ్రామాల ప్రజలు జీవన్ రెడ్డికి రెడ్డి కృతజ్ఞతలు సన్మానాలు చేశారురాయికల్ మండలం జగన్నాథ పూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి చొరవ చూపి సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి రూ.17.50 కోట్లు మంజూరు చేయించడం పై జగన్నాథపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ...గిరిజనులు కృతజ్ఞత తెలిపేందుకు..జగిత్యాల తరలివచ్చారు.సంప్రదాయ డోలు చప్పుళ్ళతో జగిత్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో జీవన్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందించి..శాలువాలతో సన్మానించారు.జగన్నాథపూర్ ప్రజల దశాబ్దాల కల వంతెన నిర్మాణం సాకారం చేసినందుకు జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం గిరిజనులు మాట్లాడుతూ...గతంలో ఎంతమందికి మొర పెట్టుకున్న మా మొర ఆలకించలేదు..జీవన్ రెడ్డి మా కోసం నిరంతరం మా వెంటే ఉంటూ అభివృద్ధికి కృషి చేశారు.మాకు భూములు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..గతంలో బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, నిర్మాణం పూర్తి చేయించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చిన ఇళ్లు మాత్రమే ఉన్నాయని, ఏ ప్రభుత్వం కూడా ఇల్లు మంజూరు చేయలేదు.ఎన్నో ఏళ్లుగా మీ వెంటే ఉన్నాం ..భవిష్యత లో సైతం జీవన్ రెడ్డి వెంటే ఉంటాం అని నినదించారు.దశాబ్దాల మా కల జీవన్ రెడ్డి తోనే సాధ్యమైంది అన్నారు.జీవన్ రెడ్డి కి రుణ పడి ఉంటాం అని గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...నిరుపేద వర్గాలైన ఆదివాసీ లతో ఇరవై ఏళ్లుగా అనుబంధం ఉంది.తాగు నీటి సమస్య ఉందని నా దృష్టికి తీసుకు వస్తే పైపులు వేసి, సమస్య పరిష్కరించిన.ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని దృష్టికి తీసుకు వస్తే స్థానికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన.2014 లో రాష్ట్రంలో టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ బోర్నపల్లి వంతెన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేయాలని కేసీఆర్ కు విన్నవించి 70 కోట్లు మంజూరి చేయించిన.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలనిసీ ఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజల స్థితిగతుల పై పూర్తి అవగాహనాతో అప్పటికప్పుడు నిధులు మంజూరు చేశారు.వంతెన నిర్మాణంతోపాటు బీ టి రోడ్డు వేసేందుకు మొత్తం 17.50 కోట్లు మంజూరు చేశారు.వచ్చే ఏడాది వరకు వంతెన నిర్మాణం పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.మీ బిడ్డగా భావించి, ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని సూచించారు.దశాబ్దాల కల సాకారం పై హర్షం వ్యక్తం చేస్తున్నాను.భవిషత్ లో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు తో పాటు, మీకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.రేవంత్ రెడ్డి పాలనలో ఏక కాలంలో పంట సాగు సమయంలో రైతు భరోసా అందించి, చరిత్ర సృష్టించారు.ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తాను.గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.